www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -199 గురువారం 5 నవంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

తెలంగాణ కులగణన దేశానికే రోల్ మోడల్

శ్రీకృష్ణ సదర్ ఉత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల పాత్ర మరువలేనిది

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి: తేజస్వీ యాదవ్



హైదరాబాద్:నవంబర్ 04 ,(ప్రజావినికిడి):

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ కులగణనను ప్రామాణికంగా తీసుకుందని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. **మిగతా 2లో...**

ట్రంప్‌పై వెల్లువెత్తిన ప్రజాగ్రహం


అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఘోర పరాజయం

ఉభయ సభల్లో డెమొక్రాట్ల ఆధిపత్యం..

ట్రంప్ విధానాలపై ఓటర్ల అసంతృప్తి

వాషింగ్టన్: నవంబర్ 04 ,(ప్రజావినికిడి):

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికార రిపబ్లికన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక, విదేశాంగ విధానాలపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించింది. ప్రతినిధుల సభతో పాటు సెనెట్‌లోనూ డెమొక్రటిక్ పార్టీ ఆధిక్యత సాధించడంతో అమెరికా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన వ్యయం, ఇరాన్‌తో యుద్ధ పరిణామాలు, వాణిజ్య సుంకాలు, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలు రిపబ్లికన్లకు ప్రతికూలంగా మారాయి. ట్రంప్‌కు మద్దతుగా నిలిచిన పలువురు అభ్యర్థులు సైతం ఓటమి చవిచూడటం **మిగతా 2లో...**



గ్లోబల్ సమ్మిట్‌పై కేబినెట్ దృష్టి!

నేడు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం

పెట్టుబడులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ



2లో.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు

కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ, బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు

తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చిందని అమిత్ షాను ప్రశ్నించిన కేటీఆర్

రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలపై విమర్శలు

హైదరాబాద్ నవంబర్ 04 ,(ప్రజావినికిడి):

కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా **మిగతా 2లో...**



ఈడీ విచారణకు హాజరైన అంబటి

గతంలో అనారోగ్య కారణాలతో విచారణకు హాజరుకాని అంబటి

మద్యం రవాణా టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపణలు



అమరావతినవంబర్ 04 , (ప్రజావినికిడి):

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. మద్యం రవాణా కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేస్తున్నారు.

ఈ కేసులో విచారణకు రావాలని గతంలోనే ఈడీ అంబటికి నోటీసులు ఇచ్చింది. అయితే, తనకు **మిగతా 2లో...**

బాల కార్మిక వ్యవస్థకు చెక్..

చట్టం అమలుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు!

పర్యవేక్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని కేంద్రానికి సూచన..

రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల ద్వారా అమలు చర్యలు

2లో.

నేడే పరిషత్ పోరు..


ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం: ఎస్ఈసీ పునేఠా

ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఎన్నికలపై ఎస్ఈసీ సమీక్ష.. కీలక ఆదేశాలు

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

అమరావతి నవంబర్ 04 ,(ప్రజావినికిడి):

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పోలింగ్‌కు పెద్దగా ఇబ్బందులు ఉండబోవని ఆయన తెలిపారు. బుధవారం విజయవాడలో జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరపాలని, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఓటర్లకు, సిబ్బందికి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ, పోలింగ్ విధుల్లో 2.52 లక్షల మంది, కౌంటింగ్‌లో **మిగతా 2లో...**



అందరికీ అనుగుణంగా పరీక్షా విధానం



అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా జాతీయ పరీక్షా విధానం ఉండాలి: సీఎం చంద్రబాబు

నందన్ నీలేకని నేతృత్వంలోని హై పవర్డ్ టాస్క్ ఫోర్స్ బృందంతో చంద్రబాబు భేటీ

రాష్ట్రాల ఏకాభిప్రాయంతో సంస్కరణలు చేపట్టాలి: సీఎం

విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా పరీక్షల విధానం ఉండాలన్న మంత్రి లోకేశ్

పరీక్షల నిర్వహణలో సాంకేతికత వినియోగంపై దృష్టి సారించామన్న నీలేకని

ఏపీలో అమలవుతున్న టెక్నాలజీ విధానాలపై టాస్క్ ఫోర్స్ ఆసక్తి

అమరావతి నవంబర్ 04 ,(ప్రజావినికిడి):

భారతదేశంలోని విభిన్న రాష్ట్రాలు, విభిన్న భాషల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా జాతీయ పరీక్షా సంస్కరణలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను గౌరవిస్తూ, **మిగతా 2లో...**

అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు పొడిగింపు..

కేంద్రం కీలక నిర్ణయం

నాలుగేళ్ల తర్వాత బయటకు వెళ్లాల్సిన 75 శాతం మందికి వెసులుబాటు

పొడిగింపు తర్వాతా శాశ్వత సర్వీసుకు అవకాశం

ప్రతిభ ఆధారంగా శాశ్వత నియామకాలు

రాత పరీక్ష తర్వాతే శారీరక పరీక్ష.. నైపుణ్య ధ్రువపత్రాలు

తొలి బ్యాచ్ సర్వీసు గడువు డిసెంబరులో ముగింపు



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలంగాణ కులగణన దేశానికే రోల్ మోడల్







మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్న సదర్ ఉత్సవం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవులకు అన్ని రంగాల్లో తగిన గౌరవం కల్పిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించడంతో పాటు ఈశ్వరమ్మ యాదవ్‌ను యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలిగా నియమించిన విషయాన్ని గుర్తుచేశారు.

ఒకప్పుడు గోల్కొండ కోటను గొల్లంకొండగా పిలిచేవారని సీఎం ప్రస్తావించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రజలను యాదవులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని అన్నారు. సదర్ వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామని, ఇందుకోసం రూ.5 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. మూసీ పునరుద్ధరణ, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి యాదవులు సహకరించాలని కోరారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పశు సంపద అభివృద్ధితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని అన్నారు. సదర్ ఉత్సవాల ద్వారా యాదవ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు ఆర్థిక రంగంలోనూ వారు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సదర్ వేడుకలు సంప్రదాయాలు, సంస్కృతి, ఆత్మీయతకు ప్రతీకలని పేర్కొన్నారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యాదవులు ఈ ఉత్సవాలకు హాజరయ్యారు. సదర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దున్నరాజుల ప్రదర్శనలు, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హిమాచల్‌ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు వి.హన్మంతరావు, మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణ, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

సదర్ సమ్మేళనం కేవలం యాదవ సోదరుల పండుగే కాదని, అది తెలంగాణ ప్రజలందరి ఆత్మగౌరవ సమ్మేళనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై యాదవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవుల చిరకాల కోరికను నెరవేరుస్తూ.. సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. వేడుకల నిర్వహణ కోసం రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

గతంలో ఏ ముఖ్యమంత్రీ సదర్‌ను రాష్ట్ర పండుగగా ప్రకటించే ఆలోచన చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని నేటి గోల్కొండ కోట ఒకనాటి 'గొల్లంకొండ' అని, నగర అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకమని కొనియాడారు. తమ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించామని, అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యే పదవి ఇచ్చామని గుర్తుచేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యురాలిగా ఈశ్వరమ్మ యాదవ్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.తెలంగాణలో విజయవంతంగా నిర్వహించిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, రాబోయే రోజుల్లో యాదవులకు న్యాయమైన వాటా దక్కేలా చూస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. యాదగిరిగుట్టలో గోసంరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మూసీ పునరుజ్జీవం, మెట్రో విస్తరణ వంటి అభివృద్ధి ప్రాజెక్టులకు యాదవ సోదరులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడే పరిషత్ పోరు..

మొదటిపేజీ తరువాయి

52 వేల మంది సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీకి అనుమతిస్తామని, ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2.61 కోట్లకు చేరిందని పేర్కొన్నారు.

ఎన్నికల బందోబస్తుపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒకే దశలో పోలింగ్ జరుగుతున్నందున రద్దీని నియంత్రించేందుకు తగినంత బలగాలను మోహరించామని వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 582 జెడ్పీటీసీ స్థానాలు, 7,767 ఎంపీటీసీ స్థానాలకు గాను ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే 77 జెడ్పీటీసీ స్థానాలు, 2,051 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో, మిగిలిన స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల బరిలో 2,169 మంది జెడ్పీటీసీ అభ్యర్థులు, 18,843 మంది ఎంపీటీసీ అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

ఈ ఎన్నికల్లో మొత్తం 2.61 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.28 కోట్ల మంది పురుషులు, 1.32 కోట్ల మంది మహిళలు, 1,282 మంది ఇతరులు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. ఓటర్ల సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 31,460 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 8,904 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా, 7,160 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఈ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. 16,064 కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, సుమారు 6,000 కేంద్రాల్లో ల్యాప్‌టాప్‌ల ద్వారా వెబ్‌కాస్టింగ్, 6,507 కేంద్రాల్లో వీడియోగ్రఫీ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు.

ఎన్నికల విధుల్లో భాగంగా 36,684 మంది ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం సుమారు 40,679 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. సిబ్బందిని, ఎన్నికల సామగ్రిని తరలించేందుకు 4,442 భారీ వాహనాలు, 3,200 తేలికపాటి వాహనాలను వినియోగిస్తున్నారు. పోలింగ్ కోసం 1,01,618 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. ఓట్ల లెక్కింపు కోసం 365 కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటిలో 9,062 కౌంటింగ్ టేబుళ్లను సిద్ధం చేశారు. గ్రామీణ ప్రాంతాలపై పట్టు నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి.

అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు పొడిగింపు..

అగ్నిపథ్ పథకం కింద సైన్యంలో చేరిన అగ్నివీరులకు కేంద్ర ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే ఉన్న నాలుగేళ్ల సర్వీసుకు అదనంగా మరో రెండేళ్లు పొడిగించాలని నిర్ణయించింది. తొలి బ్యాచ్ అగ్నివీరుల పదవీకాలం ముగియనున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ నిర్ణయం ప్రకారం, నాలుగేళ్ల సేవ తర్వాత సాధారణ విధానంలో శాశ్వత సైనికులుగా ఎంపిక కాని మిగిలిన 75 శాతం అగ్నివీరులకు మరో రెండేళ్లు పనిచేసే అవకాశం లభించనుంది. ఈ పొడిగించిన సేవ పూర్తయ్యాక కూడా ప్రతిభ ఆధారంగా సాధారణ సైనిక విభాగంలో చేరేందుకు అవకాశం కల్పిస్తామని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి వెల్లడించారు.

అగ్నిపథ్ పథకం 2022లో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ పథకం కింద సైన్యం, నౌకాదళం, వాయుసేనల్లో నాలుగేళ్ల కాలానికి నియామకాలు చేపడుతున్నారు. ఈ గడువు ముగిసిన తర్వాత ప్రతి బ్యాచ్‌లో గరిష్ఠంగా 25 శాతం మందిని ప్రతిభ, సైనిక దళాల అవసరాల ఆధారంగా సాధారణ సర్వీసులో కొనసాగించే అవకాశం ఉంది. మిగిలినవారు విధుల నుంచి వైదొలగాల్సి వచ్చేది. తాజా నిర్ణయంతో వారికి అదనపు సేవా అవకాశం లభించనుంది.

నియామక ప్రక్రియలోనూ మార్పులు ప్రకటించారు. ఇకపై శారీరక పరీక్షకు ముందుగా రాత పరీక్ష నిర్వహించనున్నారు. సైన్యంలో పనిచేసిన సమయంలో అగ్నివీరులు పొందిన శిక్షణ, నైపుణ్యాలను గుర్తిస్తూ ధ్రువపత్రాలు కూడా అందించనున్నారు. తొలి బ్యాచ్‌లో సుమారు 18 వేల మంది అగ్నివీరుల నాలుగేళ్ల సర్వీసు గడువు 2026 డిసెంబరులో ముగియనుండటంతో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈడీ విచారణకు హాజరైన అంబటి

మొదటిపేజీ తరువాయి

ఇటీవల గుండెకు స్టెంట్లు వేశారని, అనారోగ్య కారణాలతో హాజరుకాలేనని ఆయన వైద్య నివేదికలతో పాటు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో, నవంబర్ 4న తప్పనిసరిగా విచారణకు రావాలని ఈడీ మరోసారి నోటీసులు జారీ చేయడంతో ఆయన హైదరాబాద్‌లోని కార్యాలయానికి వచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా టెండర్లలో భారీగా అవకతవకలు జరిగాయని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.195 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. కొందరికి అనుకూలంగా టెండర్ నిబంధనలు మార్చారని ప్రధాన ఆరోపణగా ఉంది. ఈ కేసులో ఇప్పటికే గత వైసీపీ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు కెసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌లను ఈడీ అరెస్ట్ చేసింది.

గతంలో నోటీసులు అందుకున్నప్పుడు "తాను ఏ తప్పూ చేయలేదని, విచారణకు పూర్తిగా సహకరిస్తానని" అంబటి రాంబాబు పేర్కొన్న విషయం తెలిసిందే.

అందరికీ అనుగుణంగా పరీక్షా విధానం

మొదటిపేజీ తరువాయి

ఏకాభిప్రాయంతో అత్యంత పారదర్శకమైన, విశ్వసనీయమైన జాతీయ పరీక్షా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థికైనా, ఏ భాష మాట్లాడే వారికైనా న్యాయం జరిగేలా ఈ సంస్కరణలు రూపుదిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఎగ్జామినేషన్ రిఫార్మ్ హై పవర్డ్ టాస్క్ ఫోర్స్ చైర్మన్ నందన్ నీలేకని నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. ఈ సందర్భంగా సచివాలయానికి విచ్చేసిన నీలేకనికి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు.ఈ భేటీలో టాస్క్ ఫోర్స్‌కు పలు కీలక సూచనలు చేసిన చంద్రబాబు, నేటి తరం విద్యార్థులు, యువత ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరీక్షల విధానంలో మార్పులు రావాలని అన్నారు. విద్య కేవలం పరీక్షలు, మార్కులకే పరిమితం కాకూడదని, విద్యార్థులలో నైపుణ్యాలు, సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు.

విద్యార్థులపై ఒత్తిడి తగ్గాలి: మంత్రి లోకేశ్

ఈ సమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, దేశవ్యాప్తంగా పరీక్షల విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని తగ్గించేలా పరీక్షల విధానాన్ని సరళీకరించాలని సూచించారు. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి విద్య, ఉద్యోగాల కోసం వెళ్లేటప్పుడు భాష, విద్యా విధానం, ధ్రువీకరణ పత్రాల పరంగా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు జాతీయ స్థాయిలో సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ వినియోగం గురించి వివరిస్తూ, రాష్ట్రంలో 'డేటా లేక్' ద్వారా వివిధ రంగాల సమాచారాన్ని ఒకేచోట సమీకరించి, మెరుగైన పాలనా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.

పరీక్షల విధానంలో సమూల మార్పులే లక్ష్యం: నందన్ నీలేకని

అనంతరం టాస్క్ ఫోర్స్ ఛైర్మన్ నందన్ నీలేకని మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడంపై తాము ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను పటిష్టం చేయడం, డిజిటల్ ఫోరెన్సిక్స్ విభాగాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తున్నామని వివరించారు.

ఈ సంస్కరణల రూపకల్పనలో భాగంగా తాము వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నామని, ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్కరణలపై అభిప్రాయాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికతను వినియోగించి అమలు చేస్తున్న విధానాలపై ఆయన ప్రత్యేక ఆసక్తిని వ్యక్తం చేశారు.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు

మొదటిపేజీ తరువాయి

వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు.అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారని, రాష్ట్రానికి ఏం ఇచ్చారని కేటీఆర్ నిలదీశారు. ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థనైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసమే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళుతూ ఆయన 'ఈఎంఐ ముఖ్యమంత్రి'గా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడవులు నరికే వీరప్పన్‌ను అటవీశాఖ మంత్రిని చేసినట్లుగా.. భూములు అమ్మే బ్రోకర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో అలా ఉందని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు

బాల కార్మిక వ్యవస్థకు చెక్..

న్యూఢిల్లీ, నవంబర్ 04 ,(ప్రజావినికిడి):

బాల కార్మికుల నిషేధ చట్టం అమలును మరింత కఠినతరం చేయాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. బాల కార్మికుల (నిషేధం, నియంత్రణ) సవరణ చట్టం2016 అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల ద్వారా అమలు సంస్థలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు సూచించింది.జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి, జస్టిస్ ఎన్‌వీ అంజారియా ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 14 ఏళ్లలోపు పిల్లలను అన్ని రకాల వృత్తులు, పనుల్లో నియమించడాన్ని నిషేధించే ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని పేర్కొంది.

2009 నాటి పిటిషన్‌పై విచారణ బాల కార్మికుల చట్టంలోని కొన్ని నిబంధనలను సవాలు చేస్తూ 'హెల్ప్ ఫర్ మిలియన్స్' అనే స్వచ్ఛంద సంస్థ 2009లో పిటిషన్ దాఖలు చేసింది. పిల్లలకు విద్యా సదుపాయాలతో పాటు మధ్యాహ్న భోజనం కల్పించాలని కూడా కోరింది. 2016లో చట్ట సవరణతో పిటిషనర్ లేవనెత్తిన అంశాలు పరిష్కారమయ్యాయని కేంద్రం కోర్టుకు తెలిపింది. దీంతో పిటిషన్‌పై తదుపరి విచారణ అవసరం లేదని పేర్కొన్న ధర్మాసనం, సవరించిన చట్ట నిబంధనలను మాత్రం కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది.

ట్రంప్‌కు ప్రజల షాక్.. భారత్‌లోనూ మార్పు వస్తుందంటున్న కాంగ్రెస్!

న్యూఢిల్లీ,నవంబర్ 04 , (ప్రజావినికిడి):: :అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురుదెబ్బ తగలడం భారత రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. డెమోక్రాట్ల విజయం కాంగ్రెస్ నేతల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. భారత్‌లోనూ రాజకీయ మార్పు సాధ్యమేనంటూ 'యెస్.. వీ కెన్ టూ' (అవును.. మనమూ సాధించగలం) అనే నినాదంతో నేతలు స్పందిస్తున్నారు.నవంబర్ 3న జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు ప్రతినిధుల సభ, సెనేట్ రెండింటిలోనూ మెజారిటీ సాధించారు. ఈ ఫలితాలను ట్రంప్‌కు వ్యతిరేకంగా వచ్చిన ప్రజా తీర్పుగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' విధానాన్ని కూడా ఆయన విమర్శించారు.కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ శామా మహమ్మద్ స్పందిస్తూ.. భారత్‌లోనూ త్వరలో ఇలాంటి రాజకీయ మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రభుత్వాలకు ప్రజలు ఎన్నికల ద్వారా సమాధానం చెబుతారని పేర్కొన్నారు. 'ఇండియా విల్ సూన్ ఫాలో' అంటూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు.

గ్లోబల్ సమ్మిట్‌పై కేబినెట్ దృష్టి!

హైదరాబాద్, నవంబర్ 04 ,(ప్రజావినికిడి): : : తెలంగాణ మంత్రిమండలి సమావేశం గురువారం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. అంతకుముందు మధ్యాహ్నం 3 గంటలకు మంత్రులతో సీఎం అనధికా రికంగా సమావేశం కానున్నారు.ప్రధానంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026' ఏర్పాట్లు, రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామిక అభివృద్ధిపై చర్చి ంచనున్నట్టు సమాచారం. వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలు, పరిశ్రమలకు భూకేటాయిం పులు, కొత్త ప్రాజెక్టులకు అనుమతుల అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితు లు, వ్యవసాయంపై ప్రభావం, తాగునీరు, విద్యుత్ సరఫరా సమస్యలపైనా మంత్రిమండలి సమీక్షించను న్నట్టు తెలుస్తోంది. రైతుల ఇబ్బందులు, సంక్షేమ పథ కాల అమలు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ, ఉద్యోగ నియామకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై చర్చించే అవకాశం ఉంది.వివిధ శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనలు, పరిపాలనాపరమైన అంశాలపై కేబినెట్ నిర్ణయాలు తీసుకోనుంది. సమావేశంలో వెలువడే నిర్ణయాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

ట్రంప్‌పై వెల్లువెత్తిన ప్రజాగ్రహం

మొదటిపేజీ తరువాయి

రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ఎన్నికల ఫలితాల్లో డెమొక్రాట్లు రెండు సభల్లోనూ ఆధిక్యత సాధించారు. రిపబ్లికన్లకు బలమైన పట్టున్న అయోవా, కాన్సాస్, సౌత్ కరోలినా వంటి రాష్ట్రాల్లోనూ డెమొక్రటిక్ అభ్యర్థులు విజయాలు సాధించడం విశేషం. దీంతో ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాలపై కాంగ్రెస్‌లో ప్రతిపక్షం నుంచి గట్టి ప్రతిఘటన ఎదురయ్యే పరిస్థితి ఏర్పడింది.ప్రభుత్వ విధానాలు, అవినీతి ఆరోపణలు, వివాదాస్పద నిర్ణయాలపై విచారణకు డెమొక్రాట్లు సిద్ధమవుతున్నారు. అవసరమైతే అభిశంసన ప్రక్రియను కూడా ముందుకు తీసుకెళ్లే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఎన్నికల ఫలితాలపై స్పందించిన ట్రంప్.. ఇరాన్ యుద్ధం, పెరిగిన ఇంధన ధరలు తమ పార్టీ ఓటమికి కారణమయ్యాయని పేర్కొన్నారు. ప్రజలు ఇంధనం కోసం అధికంగా ఖర్చు చేయాల్సి రావడం ఎన్నికలపై ప్రభావం చూపిందని అంగీకరించారు. డెమొక్రాట్లతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని చెబుతూనే, అవసరమైతే తన వీటో అధికారాన్ని వినియోగిస్తానని స్పష్టం చేశారు.ఈ ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన పలువురు అభ్యర్థులు కీలక విజయాలు సాధించారు. సుహాస్ సుబ్రమణ్యం, పియా దండియా, రో ఖన్నా, అమీ బెరా తదితరులు తమ స్థానాల్లో విజయం సాధించారు. మరోవైపు రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన వివేక్ రామస్వామి ఓటమి పాలయ్యారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ పదవికి పోటీ చేసిన తెలుగు సంతతికి చెందిన సరితా కోమటిరెడ్డి కూడా పరాజయం చవిచూశారు.అమెరికా రాజకీయాల్లో భారతీయ సంతతి అభ్యర్థుల ప్రాతినిధ్యం పెరుగుతుండటం ఈ ఎన్నికల్లో మరో ముఖ్యాంశంగా నిలిచింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 5 నవంబర్ 2026

మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జిపై

ట్రాఫిక్ నరకం..

ఏళ్ల తరబడి సమస్య, పట్టించుకునే నాథుడే కరువు..

ఇరుకైన వంతెనతో వాహనదారులకు నిత్యం అవస్థలు..

నాచారం నుంచి ఈసీఐఎల్, చర్లపల్లి వెళ్లాలంటే చుక్కలే..

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం..

నాయకులకు ఫ్లెక్సీల హడావుడి తప్ప అభివృద్ధిపై చిత్తశుద్ధి ఏదీ.?



నాచారం,(ప్రజావినికిడి): ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి మూడు సంవత్సరంలో ఉన్న ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి సున్న అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవే లక్ష్యం అంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎటుపోయాయో అని ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జి వాహనదారులకు నిత్యం నరకం చూపిస్తోంది. నగర శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అందుకు అనుగుణంగా నగరం లోపల రహదారులు, వంతెనల విస్తరణ జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఇరుకైన ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జి వద్ద ఏళ్ల తరబడి ట్రాఫిక్ సమస్య కొనసాగుతున్నా పరిష్కారానికి మాత్రం ఏమాత్రం మోక్షం కలగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ సమస్య కనిపించడం లేదా.? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.

మల్లాపూర్ పరిసర ప్రాంతాలు,ఎస్‌బీ కాలనీ, అశోక్‌నగర్ నుంచి వచ్చే వాహనదారులకు ఈ బ్రిడ్జి దాటడం ఒక పెద్ద పరీక్షగా మారింది. నాచారం నుంచి ఈసీఐఎల్, చర్లపల్లి వైపు వెళ్లే వాహనాలు బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో వాహనాలు బారులు తీరడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. కొద్ది దూరం ప్రయాణించడానికి కూడా విలువైన సమయం వృథా అవుతోంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు వెళ్లాల్సి వచ్చినా ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూడేళ్లుగా ఏం సాధించారు.?

ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి ఈ సమస్యను పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి విస్తరణ చేపట్టాలా.? ప్రత్యామ్నాయ రహదారి నిర్మించాలా.? ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలా.? అనే అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం ప్రజాప్రతినిధుల పనితీరుపై అనుమానాలు కలిగిస్తోంది. మూడు సంవత్సరాలు గడుస్తున్నా నియోజకవర్గంలోని కీలక అభివృద్ధి పనులకు అసలు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు.

సమస్యలు లేని నియోజకవర్గమా.?

నియోజకవర్గంలో సమస్యలే లేవన్నట్లుగా ఎమ్మెల్యే చేసే ప్రకటనలు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతన లేకుండా ఉన్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. మరోవైపు ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడాల్సిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు సైతం ఈ విషయంలో పూర్తిగా విఫలం చెందారని ఆశించిన స్థాయిలో స్పందించడం లేదన్న విమర్శలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి.



ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన నాయకులు ఫ్లెక్సీలు,ప్రచార ఆర్భాటాలు, రాజకీయ కార్యక్రమాలకే పరిమితమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అభివృద్ధి హామీలు గుప్పించే నాయకులకు ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలు మాత్రం కనిపించడం లేదా అని నిలదీస్తున్నారు.

ఇప్పటికైనా స్పందించేనా.?

మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జి విస్తరణకు సంబంధించి తక్షణమే సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య తీవ్రతను గుర్తించాలని కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్యతో ప్రజల సహనాన్ని పరీక్షించకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే ఈ నిర్లక్ష్యానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరిస్తున్నారు

గల్లీ నాయకులు కనీసం సర్పంచులు కూడా కాలేదుగా.?

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్ష పదవిపై తీవ్ర ఉత్కంఠ.. ఎవరికి దక్కేను పీఠం.?

పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తలకే ప్రాధాన్యత ఇవ్వాలి..

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌ను కాదని ఎంపీ ఈటల వద్ద పైరవీలంటూ పార్టీలో చర్చ..

గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు పునుక్కునే నాయకులకు భయమెందుకు.?



హైదరాబాద్,(ప్రజావినికిడి): ఉప్పల్ నియోజకవర్గం లోనివెంకట్ రెడ్డి నగర్ డివిజన్ బీజేపీలో అధ్యక్ష పదవి వ్యవహారం రాజకీయ వేడిని రాజేస్తోంది. డివిజన్ అధ్యక్ష పీఠాన్ని దక్కించుకునేందుకు పలువురు నేతలు పోటీ పడుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. పదవి ఎవరికి దక్కుతుందోనన్న ఉత్కంఠ స్థానిక కార్యకర్తల్లో నెలకొంది.పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడిన వారిని పక్కనపెట్టి, పలుకుబడి, పైరవీలతో పదవులు దక్కించుకోవాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానికంగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్‌ను సంప్రదించకుండా,ఆయన ప్రాధాన్యతను పక్కనపెట్టి నేరుగా ఎంపీ ఈటల రాజేందర్ వద్ద పైరవీలు సాగిస్తున్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఒక గల్లీ స్థాయి నాయకుడు స్థానిక మాజీ ఎమ్మెల్యే నాయకత్వాన్ని పక్కనపెట్టి తన పలుకుబడిని పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానమంత్రి మోడీ కూడా గల్లీ నాయకుడు గా ఎదిగే ప్రధాని అయ్యారని కొంతమంది నాయకులు అనడం సంతోషమే. అయితే చాలామంది గల్లీ నాయకులు కనీసం సర్పంచులు కూడా కాలేదు మరి దానిపై ఏమి సమాధానమిస్తారో.? బిజెపి పార్టీ క్రమశిక్షణ పార్టీని కానీ అందులో ఉన్న కొంత మంది నాయకుల వ్యవహారమే ఎవరికి అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్న దానిపై పత్రికలలో కథనం వచ్చింది దానికి గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు పునుక్కోవడం ఎందుకో ఆ నాయకులకే తెలియాలి.గత అసెంబ్లీ ఎన్నికలలో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఎమ్మెల్యే పోటీలలో ఉన్నప్పుడు బిజెపి కొంతమంది నాయకులు అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపొందడానికి సహకరించారని బిజెపి నాయకులు చర్చించుకున్న సంగతి వాళ్లకు తెలియకపోవడం వల్ల విజ్ఞతకే తెలియాలి.

పార్టీకి పనిచేసిన వారిని పక్కనపెడతారా.?

పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వకుండా, ఎన్నికల సమయంలో పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించి బీఆర్ఎస్ పార్టీకి పనిచేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పైరవీలకు తలోంచి పదవులు కట్టబెడితే క్షేత్రస్థాయిలో పార్టీకి నష్టం తప్పదని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారికి కాకుండా పైరవీలు చేసేవారికి పదవులు దక్కితే కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారుపార్టీ లో అంతర్గత వ్యవహారాలను కొంతమంది అగ్ర నాయకులకు తెలియనియకుండా చేసే కుట్ర కుతంత్రాలను బయటపెట్టేదే జర్నలిజం అంతేకానీ ఎంతోమంది నాయకులు పార్టీ పేరు చెప్పుకొని అనేక అక్రమ కార్యక్రమాలకు పాల్పడుతున్న విషయం ప్రజలకు అందరికీ తెలిసిందే.

పదవి వెనుక అసలు ప్రయోజనాలేమిటి.?

ఈటల రాజేందర్ పేరు ఉపయోగించుకొని రాజకీయ పలుకుబడిని పెంచుకోవడంతో పాటు,అవినీతి వ్యవహారాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు కూడా స్థానిక నాయకులలో వినిపిస్తున్నాయి. చెట్టు పేరు చెప్పుకొని కాయాలు అమ్ముకునే వాళ్ళు ఎంతోమంది ఉన్నారు అలాగే ఎమ్మెల్యే,ఎంపీల వెంట తిరుగుతూ వాళ్ళ సొంత వ్యవహారాలు చేసుకునే ఎంతోమంది నాయకులు ప్రతి పార్టీలో ఉన్నారు.

బీజేపీ అధిష్ఠానం ఇప్పటికైనా క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి, నిజాయితీగా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అవకాశం కల్పించాలని స్థానిక నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పైరవీలకు ప్రాధాన్యత ఇస్తారా.?పార్టీ కోసం పోరాడిన వారికి పట్టం కడతారా.? అన్నది వేచి చూడాల్సిందే.

దేశాలు మారుతున్నా స్నేహం మారదు

మైళ్లు పెరుగుతున్నా మమకారం తగ్గదు..

ప్రతి ప్రయాణం ఓ కొత్త పాఠం

ప్రతి నగరం ఓ కొత్త అనుభవం

ప్రతి కలయిక ఓ మధుర జ్ఞాపకం..

నలభై దేశాల సందర్శన.. అనుభవాల మధుర జ్ఞాపకాలు!

యూరప్ వీధుల్లో షాద్‌నగర్ మిత్రబృందం సందడి..

పారిస్‌లో తెలుగు విద్యార్థి

"రెహమాన్ కేపీ"తో ఆత్మీయ కలయిక

దేశాలు దాటుతున్న స్నేహబంధం..

ప్రపంచ విశేషాలను పంచుకుంటున్న నలుగురు మిత్రులు..



యూరోప్ దేశంలోని ప్యారిస్ అందమైన నగరంలో సీనియర్ జర్నలిస్టు కెపి కుమారుడు తెలుగు విద్యార్థి ఎండి.రహమాన్ సోనుతో ప్రపంచ పర్యాటక బృందం

షాద్ నగర్,(ప్రజావినికిడి):

స్నేహానికి సరిహద్దులు లేవని, అనుబంధాలకు దేశాల ఎల్లలు అడ్డుకావని నిరూపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ఓ నలుగురు మంచి అభిరుచి కలిగిన మిత్రులు. ప్రపంచాన్ని చుట్టివస్తూ విభిన్న దేశాల సంస్కృతులు, చారిత్రక కట్టడాలు,ప్రకృతి అందాలు, జీవనశైలి విశేషాలను ఆస్వాదిస్తూ తమ ప్రయాణ అనుభవాలతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 40 దేశాలను సందర్శించిన ఈ మిత్రబృందం తాజాగా యూరప్ విహారయాత్రలో భాగంగా పలు దేశాలను చుట్టేస్తోంది.ఈ బృందంలో షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్, అమెరికాలో నివసిస్తున్న బి. ప్రభాకర్ రెడ్డి (ఏసీఏ),డైమండ్ వ్యాపారవేత్త టి. శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన నిర్మాణ రంగ వ్యాపారవేత్త పి. సునిత్ కుమార్ ఉన్నారు. వృత్తులు వేరు.. నివాస ప్రాంతాలు వేరు..అయినా ఆలోచనలు, అభిరుచులు, స్నేహబంధం మాత్రం ఒక్కటిగా సాగుతున్నాయి. తీరిక సమయాలను ప్రపంచ పర్యటనలకు కేటాయిస్తూ జీవితంలో మరపురాని జ్ఞాపకాలను మూటగట్టుకుంటున్నారు.గ్రీస్ రాజధాని ఏథెన్స్ నుంచి ప్రారంభమైన వీరి యూరప్ ప్రయాణం బుకారెస్ట్, వియన్నా, బ్రాటిస్లావా, వార్సా నగరాల మీదుగా లక్సెంబర్గ్ వైపు సాగుతోంది. అడుగడుగునా చరిత్ర పలకరించే యూరప్ నగరాల్లో పర్యటిస్తూ అక్కడి విశేషాలను ఆస్వాదిస్తున్నారుముఖ్యంగా స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావా వీరి పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బ్రాటిస్లావా నగరం చరిత్రకు, ఆధునికతకు అందమైన వారధిలా

గంభీరంగా ప్రవహించే డాన్యుబ్ నది ఒడ్డున వెలసిన బ్రాటిస్లావా నగరం చరిత్రకు, ఆధునికతకు అందమైన వారధిలా కనిపిస్తుంది. మధ్యయుగాల నాటి నిర్మాణాలు, ఇరుకైన రాతి వీధులు, పురాతన భవనాలు పర్యాటకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. నగరానికి మకుటాయమానంగా కొండపై వెలసిన బ్రాటిస్లావా కోట తన తెల్లని గోడలు,నాలుగు గోపురాలతో చూపరులను ఆకట్టుకుంటుంది. ఒకప్పుడు హంగేరియన్ రాజుల నివాసంగా వెలుగొందిన ఈ కోట నుంచి డాన్యుబ్ నది అందాలతో పాటు స్లోవేకియా, ఆస్ట్రియా, హంగేరీ దేశాల సుందర దృశ్యాలను వీక్షించే అవకాశం పర్యాటకులకు లభిస్తుంది. బ్రాటిస్లావా పాత పట్టణంలోని వీధుల్లో కనిపించే ప్రత్యేకమైన శిల్పాలు మరో విశేషం. మ్యాన్‌హోల్ నుంచి తొంగిచూస్తున్నట్లుగా రూపొందించిన 'చూమిల్' కాంస్య శిల్పం పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అలాగే1563 నుంచి1830 మధ్య హంగేరియన్ రాజులకు పట్టాభిషేకాలు జరిగిన సెయింట్ మార్టిన్ కేథడ్రల్ చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఒకప్పుడు రాజుల పట్టాభిషేకాలతో మారుమోగిన ఈ ప్రదేశం నేటికీ తన చారిత్రక వైభవాన్ని చాటుతోంది.

ఈ యూరప్ పర్యటనలో మరో ప్రత్యేకమైన మధురానుభూతి పారిస్‌లో ఎదురైంది.ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ కుమారుడు రెహమాన్ (సోనూ)ను ఈ మిత్రబృందం ప్రత్యేకంగా కలుసుకుంది. విదేశీ గడ్డపై ఆత్మీయులను కలుసుకోవడం ప్రయాణానికి మరింత ఆనందాన్ని



జోడించింది. సుదూర ప్రాంతాల్లో ఉన్నా అనుబంధాలు ఎంత దగ్గరగా ఉంటాయో ఈ కలయిక మరోసారి చాటిచెప్పింది. వీరి విశేషాలు, పర్యటన అనుభవాలు, ప్రపంచ ప్రసిద్ధ ప్రాంతాల చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ బ్రాటిస్లావాలోని తెలుగు దినపత్రికలోనూ ప్రత్యేకంగా ప్రచురించడం విశేషం.పర్యాటక అనుభవాలను తమకే పరిమితం చేసుకోకుండా ఇతరులతో పంచుకుంటూ, ప్రపంచంలోని విభిన్న సంస్కృతులు, చారిత్రక సంపదను పరిచయం చేస్తున్న ఈ మిత్రబృందం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది. దేశాలు మారుతున్నా స్నేహం మారదు.. మైళ్లు పెరుగుతున్నా మమకారం తగ్గదు..ప్రతి ప్రయాణం ఓ కొత్త పాఠం,ప్రతి నగరం ఓ కొత్త అనుభవం,ప్రతి కలయిక ఓ మధుర జ్ఞాపకం. అలా నలభై దేశాల ప్రయాణానుభవాలను గుండెల్లో పదిలపరుచుకుంటూ,మరిన్ని దేశాల వైపు ఉత్సాహంగా అడుగులు వేస్తున్న ఈ నలుగురు మిత్రుల ప్రపంచ విహారం నిజంగా అభినందనీయం









ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించి

విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి





ఇబ్రహీంపట్నం.(ప్రజావినికిడి):
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంగళ్‌పల్లిలో గల భారత్ కాలేజీలో తాత్కాలికంగా కొనసాగుతున్న మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని మాజీ మంత్రులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు.
ఈ సందర్భంగా మెడికల్ కాలేజీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను కలిసి,వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలేజీలో నెలకొన్న మౌలిక వసతుల కొరత, విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకొని వారి సమస్యలను సావధానంగా విన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, అన్ని రకాల మౌలిక వసతులతో కూడిన శాశ్వత ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవనాన్ని త్వరితగతిన నిర్మించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులను విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని నాయకులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, ఇతర బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలకు శంకుస్థాపన చేసిన సర్పంచ్



వాజేడు,నవంబర్ 5,(ప్రజావినికిడి):
వాజేడు మండలం గుమ్మిడిదొడ్డి గ్రామ పంచాయతీలో బుధవారం పంచాయతీకి మంజూరైన ఇంకుడు గుతలను సర్పంచ్ బొదెబోయిన భరత్ కుమార్ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉపాధిహమీ పధకంలో గ్రామ పంచాయతీ కి 10,ఇంకుడు గుంతలు మంజూరు అయ్యాయి అని వాటిని త్వరగా పూర్తి చేస్తామని వారు తెల్పరు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి రైతుల భూమి పంట పై గిరిజనేతరుల దౌర్జన్యం

రెండెకరాల వరి పంటను ట్రాక్టర్ తో దున్నిన గిరిజనేతరుడు



వాజేడు,నవంబర్ 5,(ప్రజావినికిడి):
వాజేడు మండలంలోని అరుగుంటపల్లి, జి, గ్రామ సరిహద్దు సర్వే నంబర్ 12/1గల భూమి లో ఎఎన్ఎస్, నాయకులు సందర్శించడం జరిగినది ఆదివాసి మహిళా రైతు మడకం సుగుణ తన పొలంలో వరి పంట వేసుకున్నారు ఒక వారంలో పంట చేతికి వస్తుంది అనుకునే లోపే పక్కనే తన పొలానికి అనుకోని వున్న కొప్పుల కృష్ణ వారి కుమారుడు కొప్పుల మహేష్ అనే గి రిజనేతరుడు తన పొలాన్ని ట్రాక్టర్ తో రోటావేటర్ వేశారు అది చూసిన రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుంది అనుకునే లోపే బుగ్గిపాలు చేశారని కన్నీరు మున్నీరు అయి ఆదివాసి నాయకులకు తమగోడు చెప్పుకున్నారు. అదివిన్న ఎఎన్ఎస్, ఆదివాసి నవనిర్మాణ సేనా నాయకులు అరుగుంటపల్లి, గ్రామ సరిహద్దు సర్వే నంబర్ 12/1లో కి వెళ్లి సందర్శించడం జరిగినది వారు చెప్పింది యదార్థంఈ ప్రాంతంలో 1/70 చట్టం అమలు లో ఉన్నప్పటికీ గిరిజనేతరులు అమాయక ఆదివాసీలపై దౌర్జన్యం దమనకాండలు జరుగుతూనే ఉన్నవి ఆదివాసీల కోరకు పనిచేయవలసిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇక నుండి అయినా అధికారులు సొరవ తీసుకొని పంట చేనును నాశనం చేసిన గిరిజనేతరులపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎస్, ఆదివాసి నవనిర్మాణ సేనా ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్,ఆదివాసి నవనిర్మాణ సేనా రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్,మండల కార్యదర్శులు తల్లాడి ప్రసాద్,యలం అశోక్, నాయకులు కోరం.మనోజ్ కుమార్,పీర్ల రాజు,తల్లాడి నాసబాబు, రైతులు మడకం ప్రకాశ్,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమి కబ్జాపై అధికారుల నిర్లక్ష్యం..

అట్రాసిటీ కేసులో నిందితుల అరెస్టుకు డిమాండ్



తుప్రాన్,(ప్రజావినికిడి): మండల పరిధిలోని వెంకటయపల్లి గ్రామంలో పోచమ్మ గుడికి దళితులు వెళ్లకుండా దారిని మూసివేయడంపై కెవిపిఎస్, డిబిఎఫ్,ఏబివిస్ఎం ప్రతినిధి బృందం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో కిష్టాపూర్ వెంకటాయపల్లి గ్రామాలను సందర్శించిన బృందం బాధిత దళితులతో సమావేశమై ఘటన వివరాలు తెలుసుకుంది. అనంతరం ఆలయానికి వెళ్లే దారిని పరిశీలించింది.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య మాట్లాడుతూ, దశాబ్దాలుగా శ్రావణ మాసంలో పోచమ్మ గుడికి బోనాలు తీసుకెళ్లే ఆనవాయితీ ఉందన్నారు.2026లో బోనాలు తీసుకెళ్లేందుకు దళితులు ప్రయత్నించగా గ్రామానికి చెందిన కొందరు ట్రాక్టర్‌ను అడ్డంగా పెట్టి దారిని మూసివేసి అడ్డుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు.గ్రామకంఠం భూమిని కొందరు ఆక్రమిస్తున్నా ఎంపీడీవో,ఎంపీవో,పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు.సెప్టెంబర్10న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే అక్టోబర్ 7న కేసు నమోదు చేయడం అనుమానాలకుతావిస్తోందన్నారు.డీపీవో ఆదేశించినప్పటికీ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి దారిని పునరుద్ధరించకపోవడం దారుణమన్నారు.అరుంధతీయ బంధు సేవా మండలి మెదక్ జిల్లా అధ్యక్షులు పెద్దింటి సత్యంమాదిగ కులస్తులు బతుకమ్మ చేసినచో చెరువులో వేయవద్దని పక్కన గల మురికికుంటలో వేయాలని గతంలో భయభ్రాంతులకు గురి చేశారని కిష్టాపూర్ గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా మాదిగ వారిని డప్పులు కొట్టకుండా నిలిపివేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.
రెండు సంవత్సరాలుగా గ్రామంలో శుభకార్యాలు చావులకు వేరే గ్రామాల నుండి బ్యాండ్ తెప్పించి వాళ్ళ కార్యక్రమాలు జరిపించడంతో మాదిగలు మా ఊరిలో మేము మా తాత ముత్తాతల నుండి వెట్టి చాకిరి చేసిన పనులు మరిచి వేరే గ్రామాల నుండి వచ్చి డప్పులు బ్యాండు కొట్టడంతో ప్రశ్నించేవాడు లేకపోవడంతో మాకు ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారని దీంతో మెదక్ జిల్లాలోనే జరగడం చాలా విడ్డూరమని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జిల్లా యంత్రాంగం అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించ వలసిన అవసరం ఉందన్నారు. దళితులపై దాడులు ఇప్పటినుంచి జరిగితే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిధిలోనే దళితులపై కులవివక్ష,దాడులు కొనసాగడం విచారకరమని విమర్శించారు.దళితులపై ప్రభుత్వానికి నిజంగా ప్రేమ ఉంటే దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.తుప్రాన్ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని కోరారు.నవంబర్ 5 న డీఎస్పీ కార్యాలయం ముట్టడినిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 5న కోనాయపల్లి నుంచి తుప్రాన్ డీఎస్పీ కార్యాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రకటించారు. అప్పటికీ పోలీసులు స్పందించకపోతే నవంబర్ 11,12 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట 48 గంటల నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ తుప్రాన్ డివిజన్ అధ్యక్షుడు పంచమి చంద్రం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బొడ్డు రాజు,గ్రామస్తులు కె. స్వామి,బి.శేఖర్,కె.కనకరాజు,బి. నర్సింలు,నరేష్,కిషన్,శ్రీనివాస్,నర్సయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల ఛేదన..

పగటిపూట చోరీ కేసులో నిందితుడి అరెస్ట్ - బంగారు ఆభరణాలు, యాక్టివా బైక్ స్వాధీనం








రాజేంద్రనగర్, (ప్రజావినికిడి): పగటిపూట ఇంటి తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు అపహరించిన కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఛేదించారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు.అతడి నుంచి బంగారు ఆభరణాలతో పాటు యాక్టివా బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీగూడలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న బాధితుడు అక్టోబర్19న ఉదయం11 గంటల సమయంలో తన భార్యతో కలిసి ఇంటికి తాళం వేసి దుకాణానికి వెళ్లాడు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో భోజనం చేసేందుకు ఇంటికి తిరిగి వచ్చేసరికి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించాడు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బెడ్‌రూమ్‌లోని అల్మారాను సైతం ధ్వంసం చేసినట్లు గుర్తించాడు. ఇంట్లోని బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు అపహరణకు గురైనట్లు తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు క్రైమ్ నంబర్ 965/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 331(3),305 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితుడిని గుర్తించారు.ఈ క్రమంలో నవంబర్ 4న సయ్యద్ హమీద్ (48), మహబూబ్ కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడు పండ్ల వ్యాపారం నిర్వహిస్తూ సాయిబాబా నగర్, ధమ్మాయిగూడ, ఈసీఐఎల్ ప్రాంతంలో నివసిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడి నుంచి బంగారు ఆభరణాలు, యాక్టివా బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయమే లక్ష్యం

మొక్కజొన్న రైతుల అభ్యున్నతికి జీఐజెడ్, పెప్సికో,బేయర్ భాగస్వామ్యం





శంషాబాద్, (ప్రజావినికిడి):
వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడమే లక్ష్యంగా జీఐజెడ్,పెప్సికో ఇండియా, బేయర్ క్రాప్ సైన్స్ సంస్థలు సంయుక్తంగా ముందడుగు వేశాయి. మొక్కజొన్న సాగులో పునరుత్పాదక వ్యవసాయ పద్ధతులను విస్తరించేందుకు 'ప్రాజెక్ట్ హార్వెస్ట్'కు శ్రీకారం చుట్టాయి.ఈ కార్యక్రమం ద్వారా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మూడేళ్లలో 35 వేల మంది రైతులకు శిక్షణ అందించాలని నిర్ణయించాయి. వ్యవసాయ రంగంలో భాగస్వామ్యాల ద్వారా సమర్థవంతమైన ఫలితాలు సాధించవచ్చని పెప్సికో ఇండియా ప్రతినిధి అశోక్ రాయ్ పేర్కొన్నారు. ఇప్పటికే బంగాళాదుంపల సాగులో సాధించిన అనుభవాన్ని మొక్కజొన్న సాగుకు విస్తరిస్తున్నామని తెలిపారు.నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం,సహజ వనరులను సమర్థంగా వినియోగించడం, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని వివరించారు. జీఐజెడ్ ఇండియా, భూటాన్ కంట్రీ డైరెక్టర్ ఉల్రికే ఎబెలింగ్ మాట్లాడుతూ, తమ సంస్థ అనుభవాన్ని, స్థానిక నెట్‌వర్క్‌లను పెప్సికో,బేయర్ సంస్థల సాంకేతిక నైపుణ్యంతో అనుసంధానించడం ద్వారా రైతుల జీవనోపాధిని మెరుగుపరచవచ్చన్నారు.సుస్థిర వ్యవసాయ విలువ గొలుసులను అభివృద్ధి చేస్తూ రైతులు,వ్యాపార సంస్థలు, పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చే విధంగా ఈ భాగస్వామ్యం పనిచేస్తుందని పేర్కొన్నారు.
బేయర్ క్రాప్ సైన్స్ ఇండియా, బంగ్లాదేశ్,శ్రీలంక కంట్రీ డివిజనల్ హెడ్ సైమన్ వైబుష్ మాట్లాడుతూ, పునరుత్పాదక వ్యవసాయాన్ని విస్తరించాలంటే పర్యావరణ పరిరక్షణతోపాటు రైతుల ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలు, రైతుల సామర్థ్యాభివృద్ధి, మార్కెట్ అనుసంధానాలను సమన్వయం చేయడం ద్వారా పటిష్ఠమైన వ్యవసాయ వ్యవస్థలను నిర్మించవచ్చని తెలిపారు.ప్రాజెక్ట్ హార్వెస్ట్‌లో భాగంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైజ్ రీసెర్చ్ సహకారంతో స్థానిక నేల,నీటి పరిస్థితులకు అనుగుణమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించనున్నారు.పంట మార్పిడి,నేల ఆరోగ్య పరిరక్షణ, నీటి సమర్థ వినియోగం, వ్యవసాయ ఉత్పాదకాల పొదుపు వంటి అంశాలపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రదర్శనా క్షేత్రాలు,రైతుల మధ్య అనుభవాల మార్పిడి ద్వారా కొత్త పద్ధతులను ఆచరణలోకి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టనున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను తగ్గిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించడమే ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశమని సంస్థల ప్రతినిధులు తెలిపారు.సుస్థిర వ్యవసాయ పద్ధతులను మార్కెట్ సరఫరా వ్యవస్థలతో అనుసంధానించడం ద్వారా రైతుల ఆదాయ అవకాశాలను మెరుగుపరచడంతోపాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడనున్నట్లు వెల్లడించారు

డ్రగ్స్,సైబర్ నేరాలపై కార్మికులు అవగాహన కలిగి ఉండాలి


కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి



కొత్తూరు,(ప్రజావినికిడి):
డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నవదుర్గ ఇండస్ట్రీ నందు వలస కార్మికులకు గంజాయి,డ్రగ్స్,మత్తు మందులు,గుట్కాలు పై సీఐ నాగార్జున రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ..సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సీఐ సూచించారు.బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు.ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు.వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సీఐ నాగార్జున రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

లా విద్యార్థిని డాకూరి చంద్రకళ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

చంద్రకళ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



షాద్ నగర్,(ప్రజావినికిడి): పట్టణానికి చెందిన చంద్రకళ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహనవిశ్వవిద్యాలయంలో న్యాయవాద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని డాకురు చంద్రకళ ఆత్మహత్యకు పాల్పడడం చాలా బాధాకరమని,
ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో నివాసముంటున్న చంద్రకళ కుటుంబ సభ్యులను పరామర్శించి,
ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు.చిన్ననాటి నుంచి ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించి విశ్వవిద్యాలయంలో న్యాయవాద విద్యను అభ్యసిస్తున్న సమయంలో ఆత్మహత్యకు పాల్పడడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పేద కుటుంబంలో జన్మించినప్పటికీ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచే విధంగా చంద్రకళ తన విద్యను కొనసాగించిందని,తమ కుటుంబ సభ్యులకు మంచి పేరు తెచ్చిందని గుర్తు చేశారు. జీవితంలో స్థిరపడి,తమ కుటుంబ సభ్యులకు అండగా ఉండే సమయంలో ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.చంద్రకళ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసి.అండగా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఇందులో భాగంగానే చంద్రకళ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

దళిత క్రైస్తవ అమ్మాయిలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

అల్మాస్‌గూడ అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలతో ఎంఆర్పీఎస్ నిరసన ధర్నా

పోలీసుల లాఠీచార్జిని తీవ్రంగా ఖండించిన ఎంఆర్పీఎస్, ఏఐసీఎఫ్ నాయకులు



బాలాపూర్.(ప్రజావినికిడి):
అల్మాస్‌గూడ సెంటర్‌లో ఇద్దరు దళిత క్రైస్తవ యువతులపై అసభ్య పదజాలంతో దూషిస్తూ పాశవికంగా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్పీఎస్, ఏఐసీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ ఘటనను నిరసిస్తూ, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ మీర్‌పేట పోలీస్‌స్టేషన్ ఎదుట ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తున్న క్రైస్తవులు, ఎంఆర్పీఎస్ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులపై పోలీసులు చేసిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండించారు.
ఈ నేపథ్యంలో అల్మాస్‌గూడ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు,నల్ల రిబ్బన్లు ధరించి నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) జాతీయ అధ్యక్షులు విజయరావు, ఎంఆర్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ,భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21,25 కల్పించిన హక్కులకు విఘాతం కలిగించేలా దళిత క్రైస్తవ యువతులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికీ తమ విశ్వాసాలను, మతాచారాలను పాటించే హక్కు ఉందని,ఏవైనా బలవంతపు మతమార్పిడుల ఆరోపణలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలని, అంతేకానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు.ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి,దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అరెస్టు చేసిన నిందితుడిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని,ఈ కేసులో రాజకీయ జోక్యానికి తావులేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధితులకు తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
దళిత క్రైస్తవ సమాజానికి న్యాయం జరిగే వరకు ఎంఆర్పీఎస్ అండగా ఉంటుందని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ దాడులకు పాల్పడితే ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, మీర్‌పేట పోలీస్‌స్టేషన్ ఎదుట న్యాయం కోసం నిరసన తెలుపుతున్న ఎంఆర్పీఎస్ శ్రేణులు,దళిత క్రైస్తవులు, ప్రజాసంఘాల నాయకులపై లాఠీచార్జి చేయడం బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి నిరసన తెలిపే హక్కును కల్పించిందని, చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ ఉద్యమకారులపై లాఠీచార్జి చేయడం సమంజసం కాదన్నారు.ఈ ఘటనపై గౌరవ పోలీస్ కమిషనర్ స్పందించి వివరణ ఇవ్వాలని కోరారు.
ఈ నిరసన కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గట్టగళ్ల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ,ఎంఎస్పీ సీనియర్ నాయకులు బోర్ర రవి మాదిగ, ఎంఆర్పీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ, ఎంఆర్పీఎస్ బాలాపూర్ మండల అధ్యక్షులు చింతుల్ల చిన్న మాదిగ,ఎంఎస్పీ సీనియర్ నాయకులు హేమంత్ గుప్తా, ఎంఆర్పీఎస్ మండల సీనియర్ నాయకులు డీకే నర్సింహా మాదిగ, వంక ఉపేందర్ మాదిగ,చిత్రం హరీష్ మాదిగ, మహేశ్వరం మండల అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ, అధికార ప్రతినిధి కుమార్ మాదిగ, ఎల్బీనగర్ సీనియర్ నాయకులు మల్లెపోగు రాజు మాదిగ,అనంత సురేష్ మాదిగ, అనంత నరసింహ మాదిగ,మీసాల నాగరాజు మాదిగ, వోరుకుంట్ల రవి మాదిగ,సాయి మాదిగ తదితర ఉద్యమకారులతో పాటు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

కేశంపేట మండలంలోని రైతుల పంట పొలాలను పరిశీలించిన సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం



షాద్ నగర్.(ప్రజావినికిడి): తీవ్రమైన వర్షాభావ కరువు పరిస్థితుల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి తీవ్ర అవస్థలో ఉన్న రంగారెడ్డి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం డిమాండ్ చేశాడు
బుధవారం రోజున రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి,పాలమాకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ఓరుగంటి యాదయ్య కే. రామస్వామి ఎం. యాదిరెడ్డి.బుద్దుల జంగయ్య టి రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు సామెడి శేఖర్ రెడ్డి ఎం శ్రీను నాయక్ పల్నాటి యాదయ్య ఎం. ప్రభు లింగం.పి శివకుమార్ ఎం పవన్ చౌహాన్ ఆర్.యాదగిరి వడ్ల సత్యనారాయణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి చంద్ర బాబు తదితర పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గంలోని కేశంపేట మండలం ఇప్పలపల్లి,వేముల నర్వ గ్రామాలను సందర్శించి ఎండిపోయిన. పత్తి మరియు వడ్ల చేను మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ,
రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న తీవ్రమైన కరువు చాయలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ద్వారా రాష్ట్రాన్ని మొత్తం కరువు ప్రాంతంగా ప్రకటించే విధంగా ఒత్తిడి తేవాలని దీనికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఆయన సూచించారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 10 కిలోల బియ్యం పప్పు దినుసులు ప్రభుత్వం ఉచితంగా అందించాలి.రాబోయే ఆరు నెలలు చాలా తీవ్రమైన గడ్డు పరిస్థితులు ప్రజలు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వాలు సాగునీటి వసతి కరెంటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఈ ఆరు నెలలు ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదవాడికి 10 కిలోల బియ్యం పప్పు దినుసులు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశాడు,ఎండిపోయిన మొక్కజొన్న పంటకు 15 వేల చొప్పున వరి పంటకు 30 వేల చొప్పున పత్తికి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రైతులు బ్యాంకులలో పంటలు వేసుకోవడానికి తీసుకున్న రుణాలను మొత్తాన్ని ఏకకాలంలో రద్దు చేయాలని ఆయన కోరారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టు పూర్తి చేసి ఈ జిల్లాకు సాగునీరు త్రాగునీరు అందించాల్సిన ప్రాజెక్టును కాలేశ్వరం ప్రాజెక్టుతో దీనిని బొంద పెట్టారని ఆయన విమర్శించారు.రంగారెడ్డి జిల్లాలో 27 మండలాలు కరువు పరిస్థితుల్లో ఉన్నందున మొత్తం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ ని సందర్శించిన
టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు





షాద్‌నగర్.(ప్రజావినికిడి): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే,టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు కోరారు.షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ లో వర్తక వ్యాపారులతో ప్రస్తుత పరిస్థితులు రైతులకు కల్పిస్తున్న ధరలను అడిగి తెలుసుకున్నారు. ఆరుకాలం కష్టపడి పంటలు పండించిన రైతులకు మంచి ధర నిర్ణయించే క్రమంలో ప్రభుత్వం అనూహ్యంగా తీసుకున్న నిర్ణయం,ఆదేశాల వల్ల నేడు రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని వర్తక వ్యాపారుల సంఘం నాయకులు ఆయనకు వివరించారు. ప్రభుత్వం బియ్యం ధరను కట్టడి చేయడం ద్వారా నేడు రైతులే నష్టం పోయే ఆస్కారం ఎక్కువగా ఉందని వారు తెలిపారు.
బుధవారం ఆయన షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి,
మార్కెట్‌లో ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా వర్తక వ్యాపారులతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్లు, ప్రస్తుత మార్కెట్ ధరలు,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులు ఎల్ నినో ప్రభావంతో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పంటలు పండిస్తున్నారని, పెట్టుబడి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో వారికి గిట్టుబాటు ధర లభించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. దళారుల జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరగాలని, రైతులకు న్యాయం జరిగేలా వ్యాపారులు సహకరించాలని సూచించారు.

రైతుల కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కాలి.

రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కినప్పుడే వ్యవసాయ రంగం బలోపేతం అవుతుందని, రైతుల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని బక్కని నరసింహులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు కే.శివకుమార్,అన్మారి వెంకటయ్య,శంకర్ రెడ్డి, యాదయ్య,నర్సింలు,రైతులు వర్తక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

కస్లాబాద్,పీర్జాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్





షాద్ నగర్.(ప్రజావినికిడి): నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరిగూడెం మండలం కాస్లాబాద్,పీర్జాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, విడుదల చేస్తున్న నిధులు సమాజంలోని నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తున్నాయి అని అన్నారు.
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ఈ బృహత్తర పథకాన్ని షాద్‌నగర్ నియోజకవర్గంలో పక్కాగా అమలు చేస్తూ,అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా రాత్రింబవళ్లు శ్రమిస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు.నియోజకవర్గంలో ఎలాంటి పక్షపాతం లేకుండా,కేవలం అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.ప్రజా పక్షపాతి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌నిరుపేదల కష్టాలను తన కష్టాలుగా భావించి,ఇళ్ల మంజూరు నుండి నిర్మాణాలు పూర్తయ్యే వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ ఫలాన్ని షాద్‌నగర్ ప్రజల గుమ్మము ముందుకు చేర్చడంలో శంకర్ చూపిస్తున్న చొరవ మిగతాప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తోంది.పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదములు అని అన్నారు.సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వానికి..ప్రజల మనిషిగా నిలుస్తున్న వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్,మాజీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు,కాస్లాబాద్,సర్పంచ్ కుమార్,రావిర్యాల సర్పంచ్ నీలయ్య,మాజీ ఎంపీటీసీ సత్యం రెడ్డితో పాటు గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లేష్, రాజేష్,పాపయ్య,నరసింహులు,రామాంజన్,కృష్ణ,మొగిలిరెడ్డి,కిషన్,రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భూ వినియోగ మార్పులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలి..


హెచ్ఎండిఏ ఎండీకి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినతి

ఎల్బీనగర్.(ప్రజావినికిడి):
ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో భూ వినియోగ మార్పులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బుధవారం రోజు హెచ్ఎండిఏ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో గతంలో ఓపెన్ స్పేస్,కన్జర్వేషన్, ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లుగా కేటాయించిన భూములను నివాస ప్రాంతాలుగా మార్చాలని ప్రతిపాదనలు సమర్పించారు.ఇందుకు సంబంధించిన అన్ని అవసరమైన పత్రాలను గతంలోనే ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. గతంలో ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చేందుకు జీవో జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, 3 సంవత్సరాలు గడుస్తున్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో ఆ ప్రక్రియను నిలిపివేసిందని విమర్శించారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న భూ వినియోగ మార్పులకు త్వరగా ఆమోదం తెలిపి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.దానిలో భాగంగా

ముసాయిదా భూ వినియోగ మార్పు-1
బండ్లగూడ (గ్రామం) ఆనంద్ నగర్ మరియు గోపాలకృష్ణపురంలో సర్వే నం.40/గ,41 అలాగే 37లోని కొంత భాగం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు-2
ఫతుల్లాగూడ (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ మరియు ధనలక్ష్మి నగర్లో సర్వే నం.51/గ మరియు 52/గలోని స్థలం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు 3
కర్మన్ఘాట్ (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ,తపోవన్ కాలనీలలో



సర్వే నంబర్లు 305, 306,307,308, 309,310లోని స్థలం ప్రస్తుతం తయారీ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు-4
కోత్తపేట (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని రామలింగేశ్వర కాలనీలో సర్వే నంబర్లు102, 06,107,108, 109,115,116, 118,119,120, 121,122లోని స్థలం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయించబడింది.
ముసాయిదా భూ వినియోగ మార్పు-5
లింగోజిగూడ (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ,తపోవన్ కాలనీలలో సర్వే నంబర్లు 25,26, 27,28,29,30, 64,65,66 మరియు 71 నుండి 79 వరకు గల స్థలం ప్రస్తుతం తయారీ వినియోగంగా కేటాయించబడింది.
ముసాయిదా
భూ వినియోగ మార్పు-6
నాగోల్ (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని సాయినగర్ కాలనీ, అరుణోదయ కాలనీ, కో-ఆపరేటివ్ సొసైటీ కాలనీలలో సర్వే నంబర్లు 96 మరియు 98లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు-7
బండ్లగూడ (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఆనంద్ నగర్, గోపాలకృష్ణపురంలో సర్వే నంబర్లు 6,7,8,9,ా11, 15,16,17,46, 47,57,58,61, 62,అదేవిదంగా 63లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు-8
హయత్నగర్ (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వినాయక్ నగర్ కాలనీ,కౌలన్ శివారెడ్డి నగర్లో సర్వే నంబర్లు 210 అలాగే 215లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు-9
బాగ్ హయత్నగర్ (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో సర్వే నం.97లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు-10
హయత్నగర్ (గ్రామం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బి.సి. కాలనీలో సర్వే నం.195/2లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.దీనిని నివాస వినియోగంగా మార్చాలని ప్రతిపాదించడమైనది.అదేవిధంగా బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రజలకు అవసరమైన పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆటస్థలాలు, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధికి వెంటనే పరిపాలనాపరమైన,ఆర్థిక అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు.
ఈ సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం జరిగితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.దీనిపై హెచ్ఎండిఏ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అంశాలను పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు,కొత్త భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం: మంత్రి పొన్నం

హైదరాబాద్(ప్రజావినికిడి):



ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన టీజీఎస్ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ఆర్టీసీ తరఫున కలిపి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం వద్ద అక్టోబర్ 25న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. టికెట్ డబ్బుల చిల్లర విషయమై ప్రయాణికురాలు మౌనికతో జరిగిన గొడవలో... ప్రవళికను కదులుతున్న బస్సు నుంచి కిందకు తోసేయడంతో ఆమె వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. పది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆమె కన్నుమూశారు. ఈ ఘటనపై ఇప్పటికే నిందితురాలైన ప్రయాణికురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

కరవు కష్టాల నుంచి రైతన్నను గట్టెక్కించండి

: కేంద్ర బృందానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

కరవు పరిస్థితులపై కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం

రాష్ట్రానికి ప్రత్యేక సాయం అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

వీబీ జీ రామ్ జీ పథకం పనిదినాలు 200కి పెంచాలని కోరిన సీఎం

కరవు బాధితులకు డ్రాట్ కార్డులు, జేజేఎం విస్తరణకు సహకరించాలని వినతి

పంటల బీమా పరిహారం త్వరగా చెల్లించేలా చూడాలని సూచన

నవంబర్ 04 ,(ప్రజావినికిడి):

ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ రంగం కుదేలైన నేపథ్యంలో, రైతులను, ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో కరవు తీవ్రతను అంచనా వేసేందుకు పర్యటించిన కేంద్ర అంతర మంత్రిత్వ శాఖల బృందం (ఐఎంసీటీ) బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న ఉపశమన చర్యలను సీఎం వారికి సమగ్రంగా వివరించారు.

రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను కేంద్ర బృందానికి వివరిస్తూ, "ఒకవైపు తీరప్రాంతం తుఫాన్లతో నష్టపోతుంటే, మరోవైపు రాయలసీమ, ఇతర ప్రాంతాలు ఎల్ నినో ప్రభావంతో తీవ్ర కరవు కోరల్లో చిక్కుకున్నాయి" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది సాధారణం కంటే అత్యంత తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల ఖరీఫ్ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు.

ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో పరిస్థితి అత్యంత



ఆందోళనకరంగా ఉందని, సాగునీటితో పాటు తాగునీరు, పశుగ్రాసానికి కూడా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. దేశంలోనే రెండో అత్యల్ప వర్షపాతం నమోదైన ప్రాంతంగా అనంతపురం జిల్లా నిలిచిన విషయాన్ని ఆయన బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 412 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించామని, పంట నష్టాలపై పూర్తిస్థాయి అంచనాలతో వారం రోజుల్లో కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

వ్యవసాయానికి అండగా కీలక పథకాల విస్తరణ

కరవు పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ఉపాధిని, వ్యవసాయాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కొన్ని కీలక ప్రతిపాదనలు చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి క్షేత్రస్థాయిలో మానవ వనరుల అవసరం ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో 'వీబీ జీ రామ్ జీ' పథకం కింద పనిదినాలను 200 రోజులకు పెంచాలని కోరారు. ఈ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానించడం ద్వారా రైతులకు కూలీల కొరత తీరడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సూచించారు.

కరవు కారణంగా రైతుల ఆదాయం పూర్తిగా పడిపోయిందని, గతంలో తీవ్ర కరవు వచ్చినప్పుడు రాయలసీమలో పది ఎకరాల రైతులకు కూడా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకున్నామని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుతం అర్హులైన కరవు బాధిత కుటుంబాలకు 'డ్రాట్ కార్డులు' జారీ చేసే అంశాన్ని పరిశీలించి, కేంద్ర సహకారంతో నిత్యావసరాలను సబ్సిడీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు, రైతుల వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు కేంద్రం తోడ్పాటునందించాలని కోరారు.

జల్ జీవన్ మిషన్‌తో శాశ్వత పరిష్కారం

వర్షాభావంతో భూగర్భ జలమట్టాలు ప్రమాదకరంగా పడిపోయాయని, కొత్తగా ఎన్ని బోర్లు వేసినా నీళ్లు పడటం లేదని ముఖ్యమంత్రి తెలిపారు. కేవలం తాత్కాలిక నీటి సరఫరా చర్యలతో సరిపెట్టకుండా, శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇందుకోసం 'జల్ జీవన్ మిషన్' (జేజేఎం) పథకాన్ని మరింత విస్తరించి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, అనుసంధానం వంటి పనులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు.

పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల బీమా పరిహారాన్ని త్వరగా అందించడం అత్యవసరమని అన్నారు. బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం లేకుండా, వీలైనంత త్వరగా పరిహారం రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా కేంద్రం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది రైతులకు తదుపరి పంటకు పెట్టుబడిగా ఉపయోగపడుతుందని వివరించారు.

ఈనెల 2, 3 తేదీల్లో కేంద్ర బృందం రెండు టీమ్‌లుగా విడిపోయి కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పర్యటించింది. క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక, తమ క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా 15 రోజుల్లో కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని ఐఎంసీటీ సభ్యులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించే సహాయంపై నిర్ణయం తీసుకోనుంది.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 కేసులో ఈడీ దూకుడు

ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్కామ్.. ఏపీ, తెలంగాణలో ఈడీ మెరుపుదాడులు

మాజీ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు నివాసంలోనూ సోదాలు

మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు

నవంబర్ 04 ప్రజావినికిడి):

ఏపీపీఎస్సీ గ్రూప్-1 కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ ఉదయం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తోంది.

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి, మాజీ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు నివాసంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలు, మంగళగిరి సమీపంలోని హోయ్‌ల్యాండ్ రిసార్ట్ సహా మొత్తం ఏడు చోట్ల ఈ తనిఖీలు జరుగుతున్నాయి. ఆంజనేయులు,



క్యామ్‌సైన్ మీడియా, ఇతర ప్రైవేట్ సంస్థల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలపై ఈడీ అధికారులు దృష్టి సారించారు.

గత ప్రభుత్వ హయాంలో 2018లో 169 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. 2020లో మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. అయితే, జవాబు పత్రాల మూల్యాంకనంలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై విచారణ జరిపిన సిట్... మంగళగిరి వద్ద హోయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో 84 రోజుల పాటు మూల్యాంకనం చేశారని, అర్హత లేని 66 మందితో జవాబు పత్రాలను దిద్దించారని తన నివేదికలో తేల్చింది.

ఈ మూల్యాంకనం కోసం క్యామ్‌సైన్ మీడియాకు రూ.1.14 కోట్లు, ఇతర సంస్థలకు రూ.1.38 కోట్లు చెల్లించినట్లు సిట్ గుర్తించింది. ఈ నివేదిక ఆధారంగా 2025 ఏప్రిల్‌లో పోలీసులు కేసు నమోదు చేయగా, గతంలో పీఎస్ఆర్ ఆంజనేయులు, క్యామ్‌సైన్ మీడియా డైరెక్టర్‌ను అరెస్ట్ చేశారు. సిట్ దర్యాప్తు నివేదిక ఆధారంగానే, ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి, తాజాగా సోదాలు చేపట్టింది.

రూ.15 కోట్ల భారీ క్రిప్టో కరెన్సీ మోసం కేసును ఛేదించిన ఏపీ సీఐడీ

అధిక లాభాల ఆశచూపి తెనాలి మహిళ నుంచి డబ్బు కాజేసిన అంతర్జాతీయ ముఠా

బ్లాక్‌చెయిన్ విశ్లేషణతో నిందితుల ఖాతాలను గుర్తించి, ఆస్తులను స్తంభింపజేసిన అధికారులు

బాధితురాలికి డబ్బు తిరిగి ఇవ్వాలని గుంటూరు కోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్, చైనా, మలేషియాకు చెందిన 8 మంది అరెస్ట్, ఛార్జిషీట్ దాఖలు

నవంబర్ 04 , (ప్రజావినికిడి):

ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధన విభాగం (సీఐడీ) సంచలన విజయం సాధించింది. సుమారు రూ.15 కోట్ల విలువైన భారీ అంతర్జాతీయ క్రిప్టో కరెన్సీ మోసాన్ని ఛేదించి, నిందితుల నుంచి సొమ్మును బాధితురాలికి తిరిగి ఇప్పించడంలో సఫలమైంది. సంక్లిష్టమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ కేసు దర్యాప్తులో ఏపీ సీఐడీ చూపిన ప్రతిభపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

సీఐడీ విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, తెనాలికి చెందిన ఓ మహిళను అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల ముఠా లక్ష్యంగా చేసుకుంది. క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి, ఆమె నుంచి విడతలవారీగా రూ.15 కోట్లు కాజేశారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు మంగళగిరిలోని సీఐడీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అధికారులు కేసు నమోదు చేసి



దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. బాధితురాలు తొలుత తన బ్యాంకు ఖాతాల నుంచి 13 వేర్వేరు క్రిప్టో వాలెట్లకు నిధులు బదిలీ చేశారు. ఆ తర్వాత నిందితుల సూచనలతో 'హనీకోంబ్ఏపీఐ.ఆర్గ్', 'అలీబార్బిట్.బిట్' వంటి నకిలీ ప్లాట్‌ఫామ్‌లలో పెట్టుబడి పెట్టారు. బిట్‌కాయిన్, సోలానా, డాగీకాయిన్ రూపంలో సుమారు 1.5 మిలియన్ డాలర్ల విలువైన 27 లావాదేవీలు జరిపారు. ఈ నిధులను నిందితుల ముఠా అనేక మ్యూల్ ఖాతాల ద్వారా, పలు దశల్లో బదిలీ చేస్తూ (స్ట్రక్చర్డ్ లేయరింగ్) కేమన్ ఐలాండ్స్ కేంద్రంగా పనిచేసే 'గేట్ గ్లోబల్ కార్పొరేషన్' అనే క్రిప్టో ఎక్స్ఛేంజ్‌కు తరలించినట్లు సీఐడీ గుర్తించింది. బ్లాక్‌చెయిన్ లావాదేవీలను క్షుణ్ణంగా విశ్లేషించి, కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (×4జ) సాంకేతిక సహకారంతో నిందితులకు చెందిన నాలుగు ఖాతాలను గుర్తించారు. వెంటనే న్యాయపరమైన చర్యలతో ఆ ఖాతాలను స్తంభింపజేశారు.

ఈ అంతర్జాతీయ ముఠాతో సంబంధం ఉన్న 8 మందిని సీఐడీ అరెస్ట్ చేసింది. వీరిలో ఇద్దరు హైదరాబాద్ వాసులు కాగా, ఇద్దరు మహారాష్ట్ర, ఒకరు మలేషియా, ఇద్దరు చైనా, ఒకరు పోర్చుగల్‌కు చెందిన వారు ఉన్నారు. ఈ ముఠాపై గుంటూరు కోర్టులో ఛార్జిషీట్ కూడా దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం గుంటూరు కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిందితుల ఖాతాల్లో స్తంభింపజేసిన క్రిప్టో ఆస్తులను అప్పటి మార్కెట్ విలువకు అనుగుణంగా యూఎస్‌డీటీలోకి మార్చి, ఆ మొత్తాన్ని బాధితురాలి వాలెట్‌కు బదిలీ చేయాలని 'గేట్ గ్లోబల్ కార్పొరేషన్'ను ఆదేశించింది. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఇలాంటి సంక్లిష్టమైన సైబర్ మోసంలో, పోయిన డబ్బును వెనక్కి రప్పించడం ఒక అసాధారణ విజయమని సీఐడీ అధికారులు పేర్కొన్నారు.

దీపావళి వెలుగుల మాటున విషవాయువుల మేఘాలు!

- ఊపిరాడని దేశ రాజధాని.. కాలుష్య కోరల్లో ఢిల్లీ ప్రజలు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ మరోసారి వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంది. దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ నగరాన్ని విషపూరిత పొగమంచు కమ్మేస్తోంది. ఇప్పటికే గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండుగకు ముందే పరిస్థితి ఆందోళనకరంగా మారడం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీపావళి తర్వాత బాణాసంచా కాల్చడం వల్ల కాలుష్యం మరింత పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.**తగ్గని కాలుష్యం.. పెరుగుతున్న అనారోగ్య ముప్పు** ఢిల్లీలో వాయు కాలుష్యానికి ఒక్క బాణాసంచా మాత్రమే కారణం కాదు. వేల సంఖ్యలో తిరిగే వాహనాల నుంచి వెలువడే పొగ, పరిశ్రమల నుంచి వచ్చే విషవాయువులు, నిర్మాణ పనుల వల్ల ఏర్పడే దుమ్ము, చెత్త దహనం, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను కాల్చడం వంటి అనేక కారణాలు గాలిని కలుషితం చేస్తున్నాయి. చలికాలంలో గాలుల వేగం తగ్గడం, ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల కాలుష్య కారకాలు వాతావరణంలోనే నిలిచిపోతున్నాయి. ఫలితంగా నగరమంతా పొగమంచు కమ్ముకుని ప్రజలకు శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా మారుతోంది.**ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం** కలుషిత గాలిని పీల్చడం వల్ల చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, శ్వాసకోశ సమస్యలున్న వారు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. దగ్గు, గొంతునొప్పి, కళ్ల మంట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. గాలిలోని అతి సూక్ష్మ ధూళి కణాలు ఊపిరితిత్తుల్లోకి చేరి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. స్వచ్ఛమైన గాలి ప్రతి పౌరుడి హక్కు. అలాంటి గాలి కోసం ప్రజలు పోరాడాల్సిన పరిస్థితి రావడం ఆందోళనకరం.**ఆంక్షలు ఉన్నా.. ఆగని కాలుష్యం** కాలుష్య నియంత్రణ కోసం ప్రభుత్వాలు పలు చర్యలు చేపడుతున్నప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. వాహనాల రాకపోకలపై ఆంక్షలు, నిర్మాణ పనులపై నియంత్రణ, రోడ్లపై నీటిని చల్లడం, యాంటీ స్మాగ్‌గన్‌ల ఏర్పాటు, ప్రజా రవాణాను ప్రోత్సహించడం వంటి చర్యలు అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ కాలుష్యం తగ్గకపోవడం అధికారుల కార్యాచరణలోని లోపాలను ఎత్తిచూపుతోంది. తాత్కాలిక చర్యలతో సమస్యను పూర్తిగా పరిష్కరించలేమన్న విషయం స్పష్టమవుతోంది.**పండుగ ఆనందం.. పర్యావరణానికి హాని కాకూడదు** దీపావళి వెలుగుల పండుగ. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకోవాల్సిన పండుగ. అయితే ఆ ఆనందం ఇతరుల ఆరోగ్యానికి ముప్పుగా మారకూడదు. బాణాసంచా వినియోగంపై నిబంధనలు పాటించడం, తక్కువ కాలుష్యాన్ని కలిగించే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వాలకే పరిమితమైన బాధ్యత కాదు. ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం.**శాశ్వత పరిష్కారమే లక్ష్యం కావాలి**ఢిల్లీ కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి. వాహనాల కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజా రవాణాను బలోపేతం చేయాలి. పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. పంట వ్యర్థాలను కాల్చకుండా రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు కల్పించాలి. చెత్త దహనాన్ని అరికట్టడంతోపాటు పచ్చదనాన్ని పెంచే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కాలుష్య నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.పండుగలు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం ఎంతో విలువైనవి. దీపావళి వెలుగులు చీకట్లను పారద్రోలాలి తప్ప విషపూరిత పొగను వెదజల్లకూడదు. అభివృద్ధి పేరుతో ప్రకృతిని నాశనం చేస్తే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి కూడా అందని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు, ప్రజలు మేల్కొని పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి. అప్పుడే నిజమైన దీపావళి వెలుగులు ప్రతి ఇంటా విరజిల్లుతాయి.

శ్రీవారి మెట్టుపై విషాదం.. గుండెపోటుతో ఎన్నారై భక్తుడు మృతి!

- ఏడుకొండలవాడి దర్శనానికి వెళ్తూ తుదిశ్వాస.. కుటుంబ సభ్యుల్లో తీరని విషాదం



తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం శ్రీవారి మెట్టు మార్గంలో కాలినడకన వెళ్తున్న ఓ ఎన్నారై భక్తుడు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఘటన విషాదాన్ని నింపింది. భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనానికి బయలుదేరిన భక్తుడు మార్గమధ్యలోనే మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.**మెట్ల మార్గంలో ఒక్కసారిగా అస్వస్థత** తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల ద్వారా కాలినడకన కొండపైకి చేరుకుంటారు. ఈ క్రమంలో శ్రీవారి మెట్టు మార్గంలో వెళ్తున్న భక్తుడు ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురైనట్లు సమాచారం. గుండెపోటు రావడంతో కుప్పకూలి ప్రాణాలు కోల్పోయినట్లు కథనం పేర్కొంది.**భక్తుల భద్రతపై మరోసారి చర్చ** తిరుమలకు నిత్యం వేలాది మంది భక్తులు కాలినడకన వెళ్తుంటారు. కొండపైకి వెళ్లే మెట్ల మార్గంలో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్య సమస్యలున్న వారు కూడా ప్రయాణిస్తుంటారు. కొండ ఎక్కే సమయంలో శారీరక శ్రమ అధికంగా ఉండటంతో కొందరు అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం.**వైద్య సదుపాయాలు మరింత బలోపేతం చేయాలి**మెట్ల మార్గాల్లో వైద్య సిబ్బంది, ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర అంబులెన్స్ సేవలను నిరంతరం అందుబాటులో ఉంచాలి. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో చికిత్స అందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలి. భక్తుల రద్దీకి అనుగుణంగా వైద్య సిబ్బందిని నియమించాలి. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్న వారు మెట్ల మార్గంలో ప్రయాణించే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ప్రేయసికి అంకితమైన అర్ష్‌దీప్ వికెట్ సంబరాలు!

- న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో ప్రత్యేక నృత్యంతో సందడి.. ప్రేయసి సమ్రీన్ కౌర్ కోసమేనని వెల్లడించిన భారత పేసర్



ఆక్లాండ్: భారత యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ మైదానంలో చేసిన ఓ ప్రత్యేక సంబరం అభిమానులను ఆకట్టుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో వికెట్ తీసిన అనంతరం అతడు చేసిన వినూత్న నృత్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ సంబరం వెనుక ఉన్న అసలు కారణాన్ని అర్ష్‌దీప్ స్వయంగా వెల్లడించడంతో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. తన ప్రేయసి, నటి సమ్రీన్ కౌర్‌కు ఆ సంబరాన్ని అంకితం చేసినట్లు తెలిపాడు.**వికెట్ తీసి.. ప్రత్యేకంగా సంబరాలు**న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో భారత బౌలర్లు అద్భుతంగా రాణించారు. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా కైల్ జేమీసన్‌ను ఔట్ చేసిన అనంతరం అర్ష్‌దీప్ మైదానంలో ప్రత్యేకమైన నృత్యంతో సంబరాలు చేసుకున్నాడు. అతడి వినూత్న హావభావాలు చూసి సహచర ఆటగాళ్లతోపాటు అభిమానులు కూడా ఆశ్చర్యపోయారు.**ప్రేయసి కోసమేనని వెల్లడి**తన సంబరాల వెనుక ఉన్న కారణాన్ని మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ వివరించాడు. తాను, తన ప్రేయసి బయటకు వెళ్లినప్పుడు సరదాగా చేసే నృత్య అడుగులనే మైదానంలో ప్రదర్శించినట్లు తెలిపాడు. ఇద్దరిలో ఎవరికైనా మానసికంగా ఉత్సాహం తగ్గినప్పుడు ఇలాంటి చిన్న చిన్న సంబరాలతో ఒకరినొకరు ఉత్సాహపరుచుకుంటామని చెప్పాడు. అందుకే ఈసారి వికెట్ తీసిన ఆనందాన్ని ఆమెకు అంకితం చేసినట్లు వెల్లడించాడు.**నాలుగు వికెట్లతో ఆకట్టుకున్న పేసర్**ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ తన బౌలింగ్‌తోనూ ఆకట్టుకున్నాడు. పది ఓవర్లలో 70 పరుగులిచ్చి నాలుగు వికెట్లు సాధించాడు. విల్ యంగ్, హెన్రీ నికోల్స్, కైల్ జేమీసన్, గ్లెన్ ఫిలిప్స్‌లను పెవిలియన్‌కు పంపాడు. అతడికి గుర్నూర్ బ్రార్ మూడు వికెట్లు, అన్షుల్ కాంబోజ్ రెండు వికెట్లతో సహకరించారు. దీంతో న్యూజిలాండ్ జట్టు 40.2 ఓవర్లలో 185 పరుగులకే ఆలౌటైంది.**అభిమానుల్లో ఆసక్తి**అర్ష్‌దీప్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను మైదానంలో ప్రత్యేకంగా ప్రస్తావించడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. గతంలోనూ తన ప్రేయసి సమ్రీన్ కౌర్‌పై సామాజిక మాధ్యమాల్లో వచ్చిన విమర్శలను అర్ష్‌దీప్ ఖండించాడు. వ్యక్తిగత జీవితాన్ని గౌరవించాలని అభిమానులకు సూచించాడు. తాజాగా మైదానంలో ఆమెకు ప్రత్యేకంగా సంబరాన్ని అంకితం చేయడంతో ఈ జంట మరోసారి వార్తల్లో నిలిచింది.క్రికెట్ మైదానంలో వికెట్ సాధించడం ఆటగాడికి ఆనందాన్ని ఇస్తుంది. ఆ ఆనందాన్ని తన జీవితంలో ప్రత్యేకమైన వ్యక్తితో పంచుకోవడం అర్ష్‌దీప్ సంబరానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఒకవైపు అద్భుతమైన బౌలింగ్‌తో జట్టుకు విజయావకాశాలు అందిస్తూనే, మరోవైపు తనదైన శైలిలో సంబరాలు చేసుకోవడం అభిమానులను ఆకట్టుకుంది. దీంతో అర్ష్‌దీప్ వికెట్ సంబరం మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వన్డే క్రికెట్‌లో విరాట్ కోహ్లీ ప్రపంచ రికార్డు!

- మూడో స్థానంలో 13 వేల పరుగుల మైలురాయి.. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా చరిత్ర సృష్టించిన కింగ్ కోహ్లీ



ఆక్లాండ్: టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డే క్రికెట్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 13 వేల పరుగులు పూర్తి చేసిన ప్రపంచంలోనే తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన తొలి వన్డేలో ఈ ఘనత సాధించాడు. ఇప్పటికే ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్న కోహ్లీ, తాజాగా మరో మైలురాయిని అందుకుని తన ప్రత్యేకతను చాటుకున్నాడు.**12 పరుగులతో చరిత్రలోకి..** ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా భారత్-న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జరిగింది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ నిర్దేశించిన 186 పరుగుల లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీకి ఈ అరుదైన రికార్డును అందుకునే అవకాశం వచ్చింది. మ్యాచ్‌కు ముందు మూడో స్థానంలో 13 వేల పరుగులు పూర్తి చేయడానికి అతడికి మరో 12 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులోకి వచ్చిన కోహ్లీ తాను ఎదుర్కొన్న 13వ బంతికి 12వ పరుగు సాధించడంతో చారిత్రక మైలురాయిని చేరుకున్నాడు. దీంతో వన్డే క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు.**పాంటింగ్ రికార్డును అధిగమించిన కోహ్లీ**వన్డేల్లో మూడో స్థానంలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ రెండో స్థానంలో ఉన్నాడు. పాంటింగ్ తన కెరీర్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 12,662 పరుగులు సాధించాడు. కోహ్లీ తాజాగా 13 వేల పరుగుల మార్కును అందుకోవడంతో అతడి కంటే ముందంజలో నిలిచాడు. శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర 9,747 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో కోహ్లీ, పాంటింగ్ మాత్రమే 10 వేల పరుగుల మార్కును దాటడం విశేషం.**నిలకడకు నిదర్శనం కోహ్లీ ప్రస్థానం**వన్డే క్రికెట్‌లో మూడో స్థానం అత్యంత కీలకమైన బ్యాటింగ్ స్థానంగా భావిస్తారు. ప్రారంభంలో వికెట్లు త్వరగా పడితే ఇన్నింగ్స్‌ను నిలబెట్టాల్సి ఉంటుంది. ఓపెనర్లు మంచి ఆరంభం ఇస్తే పరుగుల వేగాన్ని పెంచాల్సి ఉంటుంది. ఈ రెండు బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ కోహ్లీ ఎన్నో సంవత్సరాలుగా భారత జట్టుకు అండగా నిలుస్తున్నాడు. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడటం, లక్ష్య ఛేదనలో బాధ్యత తీసుకోవడం అతడి ప్రత్యేకతగా నిలిచాయి. ఈ క్రమంలోనే మూడో స్థానంలో 13 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు.**శతకాలు, అర్ధశతకాలతో ప్రత్యేక గుర్తింపు** మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ కోహ్లీ 48 సెంచరీలు, 69 అర్ధసెంచరీలు సాధించాడు. అతడి సగటు కూడా 61కు పైగా ఉండటం విశేషం. అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలోనూ సచిన్ టెండూల్కర్ తర్వాతి స్థానంలో కోహ్లీ కొనసాగుతున్నాడు. ప్రతి మ్యాచ్‌లోనూ కొత్త రికార్డుల దిశగా సాగుతున్న అతడి ప్రస్థానం భారత క్రికెట్ అభిమానులకు ప్రత్యేక ఆనందాన్ని అందిస్తోంది.**సచిన్ రికార్డుపై కన్ను**వన్డే క్రికెట్‌లో ఒక నిర్దిష్ట బ్యాటింగ్ స్థానంలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన సచిన్ 15,310 పరుగులు సాధించాడు. ఇప్పుడు మూడో స్థానంలో 13 వేల పరుగులు పూర్తి చేసిన కోహ్లీ, ఈ అరుదైన ఘనతతో మరోసారి ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించాడు. భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను చేరుకునే అవకాశం అతడికి ఉంది.రికార్డులు సృష్టించడం ఒక ఎత్తయితే.. వాటిని నిలకడైన ప్రదర్శనతో అందుకోవడం మరో ఎత్తు. విరాట్ కోహ్లీ ప్రస్థానం ఈ విషయాన్ని నిరూపిస్తోంది. జట్టుకు అవసరమైన సమయంలో బాధ్యత తీసుకుంటూ, పరుగుల వేటలో తనదైన ముద్ర వేస్తున్నాడు. వయసుతో సంబంధం లేకుండా ఆటపై అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతున్నాడు. మూడో స్థానంలో 13 వేల పరుగుల ప్రపంచ రికార్డు కోహ్లీ వ్యక్తిగత ఘనత మాత్రమే కాదు.. భారత క్రికెట్ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిపోనుంది.

స్లెడ్జింగ్‌తో రెచ్చగొట్టి.. వికెట్‌తో బదులిచ్చిన గుర్నూర్ బ్రార్!

- బ్లెయిర్ టిక్నర్‌తో మాటల యుద్ధం.. మరుసటి బంతికే పెవిలియన్‌కు పంపిన భారత యువ పేసర్.. వైరల్‌గా మారిన వీడియో



ఆక్లాండ్: భారత్-న్యూజిలాండ్ మధ్య జరిగిన తొలి వన్డేలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. భారత యువ పేసర్ గుర్నూర్ బ్రార్, న్యూజిలాండ్ బ్యాటర్ బ్లెయిర్ టిక్నర్ మధ్య మైదానంలో జరిగిన మాటల యుద్ధం అభిమానులను ఆకట్టుకుంది. ప్రత్యర్థి బ్యాటర్‌ను మాటలతో రెచ్చగొట్టిన గుర్నూర్.. మరుసటి బంతికే వికెట్ తీసి తన సత్తా చాటాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.**మాటల యుద్ధానికి తెరలేపిన గుర్నూర్** న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 41వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. అప్పటికే చివరి వికెట్ కోసం భారత బౌలర్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. క్రీజులో ఉన్న బ్లెయిర్ టిక్నర్ దూకుడుగా బ్యాటింగ్ చేస్తూ భారత బౌలర్లకు సవాల్ విసురుతున్నాడు. ఈ క్రమంలో గుర్నూర్ వేసిన బౌన్సర్‌ను టిక్నర్ సరిగ్గా ఆడలేకపోయాడు. దీంతో గుర్నూర్ పుల్ షాట్ ఎలా ఆడాలో చేతులతో సైగలు చేస్తూ టిక్నర్‌ను ఆటపట్టించాడు.**తగ్గేదేలే అన్న టిక్నర్.. బౌలర్‌కు సవాల్** గుర్నూర్ సైగలకు టిక్నర్ కూడా ధీటుగా స్పందించాడు. వికెట్లను లక్ష్యంగా చేసుకుని బంతులు వేయాలని బౌలర్‌కు సూచిస్తూ బదులిచ్చాడు. దీంతో ఇద్దరి మధ్య కొద్దిసేపు సరదా మాటల యుద్ధం సాగింది. అయితే గుర్నూర్ మాత్రం మాటలకే పరిమితం కాకుండా బంతితో సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నాడు.**మరుసటి బంతికే వికెట్.. సంబరాల్లో గుర్నూర్** టిక్నర్‌కు గుర్నూర్ వేసిన తర్వాతి బంతి కూడా షార్ట్ పిచ్‌గానే వచ్చింది. దాన్ని పుల్ షాట్ ఆడేందుకు ప్రయత్నించిన టిక్నర్ బ్యాట్ అంచుకు తగిలించడంతో బంతి వికెట్ల వెనుకకు వెళ్లింది. అప్రమత్తంగా ఉన్న వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ క్యాచ్ అందుకోవడంతో టిక్నర్ ఇన్నింగ్స్ ముగిసింది. వెంటనే గుర్నూర్ సంబరాలు చేసుకున్నాడు. టిక్నర్ కూడా చిరునవ్వుతో మైదానాన్ని వీడటం క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది.**నాలుగు సిక్సర్లతో టిక్నర్ పోరాటం** ఈ మ్యాచ్‌లో టిక్నర్ చివరి వికెట్‌గా వచ్చి భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కేవలం 23 బంతుల్లో 34 పరుగులు సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఒక ఫోర్, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. జాకబ్ డఫీతో కలిసి చివరి వికెట్‌కు 39 పరుగులు జోడించి న్యూజిలాండ్ స్కోరును పెంచాడు. వన్డేల్లో 11వ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ ఒక ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో మహమ్మద్ అమీర్, నసీమ్ షాలతో కలిసి టిక్నర్ నిలిచాడు.**మూడు వికెట్లతో గుర్నూర్ ప్రతిభ** ఈ మ్యాచ్‌లో గుర్నూర్ బ్రార్ మూడు వికెట్లు పడగొట్టి భారత బౌలింగ్‌లో కీలక పాత్ర పోషించాడు. అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లతో రాణించగా, అన్షుల్ కాంబోజ్ రెండు వికెట్లు సాధించాడు. భారత బౌలర్ల ధాటికి న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌటైంది.క్రికెట్‌లో మాటల యుద్ధాలు కొత్తేమీ కాదు. అయితే ప్రత్యర్థి ఆటగాడి సవాళ్లకు మాటలతో కాకుండా ఆటతో సమాధానం చెప్పడం ప్రత్యేకత. గుర్నూర్ బ్రార్ అదే చేసి చూపించాడు. స్లెడ్జింగ్ తర్వాతి బంతికే వికెట్ సాధించడం మ్యాచ్‌లో ఆసక్తికర ఘట్టంగా నిలిచింది. మరోవైపు చివరి వికెట్‌గా వచ్చి టిక్నర్ చేసిన పోరాటం కూడా అభిమానులను ఆకట్టుకుంది. ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన ఈ సరదా పోటీ ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది.

న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం

- విరాట్ కోహ్లీ మెరుపు ఇన్నింగ్స్.. 74 పరుగులతో జట్టుకు అండ..

ఐదు వికెట్ల తేడాతో తొలి వన్డే కైవసం



ఆక్లాండ్: న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత భారత బౌలర్లు అద్భుతంగా రాణించి న్యూజిలాండ్‌ను 185 పరుగులకే కట్టడి చేయగా, లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ 74 పరుగులతో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 37 పరుగులతో రాణించడంతో భారత్ విజయం దిశగా సాగింది. వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ విధానంలో లక్ష్యాన్ని 143 పరుగులకు కుదించగా, భారత్ ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. **బౌలర్ల విజృంభణ.. 185 పరుగులకే కివీస్ ఆలౌట్** టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత యువ పేసర్లు అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్ బ్యాటర్లను కట్టడి చేశారు. అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటగా, గుర్నూర్ బ్రార్ మూడు వికెట్లతో ఆకట్టుకున్నాడు. అన్షుల్ కాంబోజ్ రెండు వికెట్లు సాధించాడు. దీంతో న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌటైంది. టిమ్ సీఫర్ట్ 38, బ్లెయిర్ టిక్నర్ 34 పరుగులతో రాణించారు.**కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్.. గిల్‌తో కీలక భాగస్వామ్యం** 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ రోహిత్ శర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి రెండో వికెట్‌కు 114 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కోహ్లీ బౌండరీలతో అలరిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు.**51 బంతుల్లో 74 పరుగులు** విరాట్ కోహ్లీ కేవలం 51 బంతుల్లో 74 పరుగులు సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి. మరోవైపు గిల్ 56 బంతుల్లో 37 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు. వర్షం కారణంగా పలుమార్లు ఆటకు అంతరాయం ఏర్పడటంతో డక్‌వర్త్ లూయిస్ విధానంలో భారత్ లక్ష్యాన్ని 143 పరుగులకు కుదించారు.**సిరీస్‌లో భారత్‌కు శుభారంభం** చివరకు భారత్ 22.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 143 పరుగులు సాధించింది. దీంతో ఐదు వికెట్ల తేడాతో విజయం అందుకుంది. భారత బౌలర్లు, బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో తొలి వన్డేలో జట్టు ఆధిపత్యం ప్రదర్శించింది. ముఖ్యంగా యువ పేసర్ల ప్రదర్శన, కోహ్లీ బ్యాటింగ్ అభిమానులను ఆకట్టుకున్నాయి.వన్డే సిరీస్‌ను విజయంతో ప్రారంభించిన భారత్ రెండో మ్యాచ్‌లోనూ ఇదే జోరు కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు. యువ బౌలర్లకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం, కోహ్లీ తన అనుభవంతో జట్టును విజయతీరాలకు చేర్చడం భారత జట్టుకు సానుకూల పరిణామాలు.

నా అభిమాన కెప్టెన్లు వారే!

సచిన్ మనసులో గంగూలీ, ధోనీకి ప్రత్యేక స్థానం



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనకు ఇష్టమైన కెప్టెన్ల పేర్లను వెల్లడించాడు. సౌరవ్ గంగూలీ, మహేంద్రసింగ్ ధోనీ తన అభిమాన కెప్టెన్లని తెలిపాడు. తాజాగా అభిమానులతో నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు సచిన్ ఈ సమాధానమిచ్చాడు.భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం గొప్ప గౌరవమని సచిన్ పేర్కొన్నాడు. అలాగే దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా నాయకత్వాన్ని ప్రశంసించాడు. జట్టును ముందుండి నడిపిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నాడని కొనియాడాడు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

అవకాశాలు ఇచ్చిన ఇండస్ట్రీపైనే విమర్శలా?: నిర్మాత ఎస్కేఎన్



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత ఎస్కేఎన్ (శ్రీఖచీ) చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దక్షిణాది చిత్ర పరిశ్రమలో అవకాశాలు అందిపుచ్చుకుని, పేరు సంపాదించిన తర్వాత కొందరు తారలు అదే పరిశ్రమను విమర్శిస్తున్న తీరు సరికాదంటూ ఆయన ఘాటుగా స్పందించారు. ఈ ధోరణి దురదృష్టకరమని సోషల్ మీడియా వేదికగా అభిప్రాయపడ్డారు.“ఒక పాత్రికేయుడిగా ఇండస్ట్రీని దగ్గర నుంచి గమనిస్తున్న నాకు ఈమధ్య ఒక విచారకరమైన ధోరణి కనిపిస్తోంది. దక్షిణాది సినిమాల్లో ముఖ్యంగా తెలుగు సినిమాలో అవకాశాలు అందుకోవడం, ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలతో గుర్తింపు తెచ్చుకోవడం, ఆ తర్వాత కొన్నేళ్లకు ఇదే పరిశ్రమను, ఇక్కడి కథలను, సాంస్కృతిక సంప్రదాయాలను విమర్శించడం కొందరికి అలవాటుగా మారింది.అభిప్రాయం చెప్పే హక్కు ప్రతి నటుడికి/నటికి ఉంటుంది, కాదనను. కానీ, నిర్మాణాత్మక విమర్శకు, మనల్ని ఆదరించిన పరిశ్రమను సెలెక్టివ్‌గా చిన్నచూపు చూడటానికి మధ్య చాలా తేడా ఉంది. మన తెలుగు సినిమాకు, దక్షిణాది చిత్రసీమకు ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక గుర్తింపు, కథలు చెప్పే పద్ధతి, విలువలు ఉన్నాయి. వేరే ప్రాంతం నుంచి వచ్చిన వారికి అది కొంచెం కొత్తగా, వింతగా అనిపించవచ్చు. కానీ, మన సంస్కృతిలో అది సర్వసాధారణం.గౌరవం అనేది ఎప్పుడూ ఇచ్చిపుచ్చుకోవాలి. ఇక్కడి అవకాశాలను ఆనందంగా స్వీకరించి, ఆ తర్వాత వాటి వెనుక ఉన్న సంస్కృతిని అగౌరవపరచడం సరికాదు. నిర్మాణాత్మక విమర్శలను ఎవరైనా స్వాగతిస్తారు. కానీ, ‘మాదే గొప్ప’ అనే సాంస్కృతిక ఆధిపత్య ధోరణితో కూడిన విమర్శలు మాత్రం ఆమోదయోగ్యం కాదు. మిమ్మల్ని గౌరవించిన పరిశ్రమను మీరు కూడా గౌరవించడం నేర్చుకోవాలి. ఇదే నేను చెప్పాలనుకున్నది“ అని ఎస్కేఎన్ ట్వీట్ చేశారు.


నాగార్జున సినిమాలో టబు విశ్వరూపం..
పుట్టినరోజున అదిరిపోయే సర్‌ప్రైజ్

అక్కినేని నాగార్జున హీరోగా నటిస్తున్న ‘కింగ్100’ చిత్రంపై ఆసక్తి పెరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో టబు పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. పుట్టినరోజు సందర్భంగా టబుకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ‘మహంతి ఝాన్సీ రాణి’గా ఆమెను పరిచయం చేసింది. రాజసం, రాజకీయ నేపథ్యం, గంభీరమైన వ్యక్తిత్వంతో ఈ పాత్ర ఉండబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా తెలుస్తోంది.

ఈ సినిమాలో టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్ ఆసక్తికరంగా ఉంది. ప్రపంచంలో రెండు రకాల మనుషులుంటారని ఆమె పాత్ర నమ్ముతుంది. ఒకరు కష్టాన్ని నమ్మేవారు.. మరొకరు అదృష్టాన్ని నమ్మేవారు. అయితే అదృష్టాన్ని నమ్మే వ్యక్తులంటే మహంతి ఝాన్సీ రాణికి అస్సలు పడదని ఈ వీడియోలో చూపించారు. ఆమె రాజకుటుంబానికి చెందిన వ్యక్తిగా, రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే నాయకురాలిగా కనిపించనుంది.

నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ ఏడాది ఆగస్టులో ‘కింగ్100’ టైటిల్‌ను చిత్రబృందం ప్రకటించింది. అప్పుడే సినిమా విడుదల తేదీని కూడా వెల్లడించింది. డిసెంబరు 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఆ సందర్భంగా విడుదల చేసిన తొలి గ్లింప్స్‌లో నాగార్జున స్టైలిష్, హుందా లుక్‌లో కనిపించాడు.

డబ్బున్నవారు, డబ్బులేనివారు.. ప్రపంచంలో మనుషులు రెండే రకాలుగా ఉంటారని నాగార్జున తన పాత్ర ద్వారా చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. డబ్బులేనప్పుడు తనను ఓడిపోయిన వ్యక్తిగా చూశారని, డబ్బు వచ్చాక రాజుగా గుర్తించారని ఆయన చెప్పే మాటలు పాత్ర స్వభావాన్ని తెలియజేశాయి. అయితే డబ్బు కంటే తన గుర్తింపే శక్తిమంతమైనదని, దాన్ని నిలబెట్టుకోవడానికి నిరంతరం పరుగెత్తాల్సి ఉంటుందని చెప్పే డైలాగ్ సినిమాపై అంచనాలు పెంచింది.ఆర్.ఏ. కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. రాజా మహదేవన్ ఛాయాగ్రహణం, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వెండితెరపై నాగార్జున, టబు పాత్రలు ఎలా సందడి చేస్తాయో చూడాలంటే డిసెంబరు 24 వరకు వేచి చూడాల్సిందే.



తమిళ సినీ పరిశ్రమకు ఇకపై రోజుకు 6 షోలు!

తమిళ సినీ పరిశ్రమకు అక్కడి ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. రాష్ట్రంలోని థియేటర్లలో కొత్తగా విడుదలయ్యే తమిళ చిత్రాలకు రోజుకు ఆరు షోలు ప్రదర్శించుకునేందుకు అనుమతి ఇస్తూ ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. సినిమా విడుదలైన మొదటి వారం రోజుల పాటు ఈ వెసులుబాటు ఉంటుందని ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ఆరు షోలను ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 2:30 గంటల మధ్య ప్రదర్శించుకోవచ్చని తెలిపింది.గత కొంతకాలంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తమిళనాడు థియేటర్ అండ్ మల్టీప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ వంటి పలు సినీ సంఘాలు ప్రభుత్వానికి ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నాయి. కొత్త సినిమాలకు తొలి వారంలో ప్రేక్షకుల ఆదరణ ఎక్కువగా ఉంటుందని, ఈ సమయంలో షోల సంఖ్య పెంచడం వల్ల పరిశ్రమకు, థియేటర్ల యజమానులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని వారు తమ అభ్యర్థనలో పేర్కొన్నారు.



ఈ విజ్ఞప్తులపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరమే సీఎం జోసెఫ్ విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

వాస్తవానికి 1957 నాటి తమిళనాడు సినిమాస్ (రెగ్యులేషన్) నిబంధనల ప్రకారం రాష్ట్రంలో రోజుకు కేవలం నాలుగు షోలకు మాత్రమే అనుమతి ఉండేది. అయితే, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సినీ పరిశ్రమ కోరిక మేరకు, కొత్త సినిమాలకు మొదటి వారం రోజులు, అలాగే పండుగలు, ప్రభుత్వ సెలవు దినాలు, శని, ఆదివారాల్లో రోజుకు ఐదు షోలకు అనుమతి ఇచ్చింది. ఇప్పుడు దానిని మరో అడుగు ముందుకు వేసి ఆరు షోలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.కొత్త సినిమాలకు విడుదలైన మొదటి వారం మాత్రమే కాకుండా, స్థానిక పండుగ రోజులు, ప్రభుత్వ సెలవులు, వారాంతాల్లో (శని, ఆదివారాలు) కూడా రోజుకు ఆరు షోలు ప్రదర్శించుకోవచ్చని ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై తమిళ సినీ పరిశ్రమకు చెందిన నిర్మాతలు, పంపిణీదారులు, థియేటర్ల యజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి పరిశ్రమకు అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్టీఆర్ ‘డ్రాగన్‘కు రవి బస్రూర్ సంగీతం..
అధికారికంగా ప్రకటించిన ప్రశాంత్ నీల్


యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న చిత్రం ‘డ్రాగన్‘. ఈ సినిమాకు సంబంధించి ప్రశాంత్ నీల్ తాజాగా ఒక కీలక అప్‌డేట్‌ను వెల్లడించాడు. ‘కేజీఎఫ్‘, ‘సలార్‘ వంటి చిత్రాలతో సంచలనం సృష్టించిన రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నట్లు ఆయన అధికారికంగా ధ్రువీకరించాడు.



మంగళవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో ముచ్చటించిన ప్రశాంత్ నీల్, ఒక నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చాడు. ‘డ్రాగన్‘ చిత్రానికి సంగీత దర్శకుడు ఎవరని అడగ్గా.. “ది వన్ అండ్ ఓన్లీ రవి బస్రూర్ సర్“ అని ఆయన స్పష్టం చేశాడు. ఈ ప్రకటనతో ఈ భారీ ప్రాజెక్టుపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి.ఇప్పటికే విడుదలైన ‘డ్రాగన్ గ్లింప్స్‘ ప్రకారం, ఆఫ్షన్ ట్రేడింగ్ కంపెనీ, గోల్డెన్ ట్రయాంగిల్ మధ్య జరిగే అంతర్జాతీయ స్థాయి ఓపియం వార్ నేపథ్యంలో ఈ సినిమా కథాంశం సాగనుంది. ఇందులో ఎన్టీఆర్ ‘లూగర్/డ్రాగన్‘ అనే పవర్‌ఫుల్ కిల్లర్ పాత్రలో కనిపించనున్నారు. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ నార్కోటిక్స్ బ్యూరో చీఫ్‌గా, మలయాళ నటుడు బిజూ మీనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదల తేదీలో మార్పు చోటుచేసుకుంది. తొలుత ఈ ఏడాది జూన్ 25న విడుదల చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం 2027 జూన్ 11న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ గత ఏడాది ఏప్రిల్ నుంచే ఈ సినిమా చిత్రీకరణలో పాల్గొంటున్నాడు.

తొలి సినిమాకే సాహసం..
మూగవాడిగా హీరో ఎంట్రీ.. ‘ఇట్లు అర్జున’ ట్రైలర్

సాధారణంగా హీరో అంటే పవర్‌ఫుల్ డైలాగ్స్ చెప్పాలి.. హీరోయిన్‌తో రొమాంటిక్‌గా మాట్లాడాలి.. విలన్లకు స్ట్రాంగ్ వార్నింగ్‌లు ఇవ్వాలి.. అని అనుకుంటాం. అయితే ఏదైనా శారీరక లోపం ఉన్న పాత్ర చేసేందుకు చాలా మంది హీరోలు వెనుకాడుతుంటారు. కానీ, ఈ మధ్యకాలంలో ట్రెండ్ మారింది. హీరోలు ప్రయోగాలు చేసేందుకు చేసేందుకు ముందుకొస్తున్నారు. అలా తన తొలి సినిమాలోనే సాహసం చేసేందుకు ఓ హీరో సిద్ధమయ్యాడు. ‘ఇట్లు అర్జున’ అనే సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నాడు యువ నటుడు అనీష్. మహేశ్ ఉప్పల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో అనస్వర రాజన్ హీరోయిన్. వెంకీ కుడుముల ఈ చిత్రాన్ని నిర్మించారు. అగ్ర నటుడు నాగార్జున సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు విడుదల వాయిదా పడిన ఈ చిత్రం ఎట్టకేలకు నవంబర్ 13న ప్రేక్షకుల ముందుకు రానుంది.



రష్మిక హిందీ యాసపై విమర్శలు..
అండగా నిలిచిన బాలీవుడ్ నటి

బాలీవుడ్‌లో పనిచేసే దక్షిణాది నటీనటులు వారి హిందీ యాస (యాక్సెంట్) కారణంగా తరచుగా విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కోవడంపై యువ నటి కషికా కపూర్ స్పందించారు. నటులను వారి నటన ఆధారంగా చూడాలని, భాష లేదా యాస ఎప్పటికీ అడ్డంకి కాకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.“హిందీ చిత్రాల్లో పనిచేసే దక్షిణాది నటుల యాసపై విమర్శలు వస్తుంటాయి, దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?“ అని అడగగా, కషికా బదులిస్తూ.. “ఇలా జరగడం చూస్తూనే ఉన్నాం. కానీ ఒక నటుడిని/నటిని అంతిమంగా నటన ఆధారంగానే గుర్తించాలి. భాష అనేది ఎప్పటికీ అవరోధం కాకూడదు. ఇది తెలుగు చిత్ర పరిశ్రమ, ఇది హిందీ చిత్ర పరిశ్రమ అని మనం విడదీయకూడదు“ అని స్పష్టం చేశారు.

గతంలో ‘కాఫీ విత్ కరణ్‘ షోలో నటి రష్మిక మందన్న కూడా తన కెరీర్‌లో యాస విషయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణాదికి చెందిన దానిని కావడం వల్ల తన హిందీ యాస సహజంగానే అలా వస్తుందని, అయినా ఆ విమర్శలకు భయపడి తాను వేర్వేరు భాషల్లో పనిచేయడం ఆపనని ఆమె తెలిపారు.ఈ నేపథ్యంలో రష్మిక ఉదాహరణను ప్రస్తావిస్తూ కషికా మాట్లాడారు. “ఉదాహరణకు రష్మిక మందన్నను తీసుకోండి. ఆమె ఒక అద్భుతమైన నటి, పెర్ఫార్మర్. ఆమెను యాస లేదా భాష ఆధారంగా జడ్జ్ చేయడం సరైంది కాదు. అది ఆమె గుర్తింపులో ఒక భాగం. ఆమె మూలాలు అక్కడివి. ‘యానిమల్‘ లాంటి భారీ చిత్రాల్లో నటించి గొప్ప పనితీరు కనబరిచారు. నటులను వారి యాసను బట్టి కాకుండా, వారి ప్రతిభను చూసి అభినందించాలి“ అని కషికా కపూర్ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613